# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 22 అక్టోబర్ 2025 | ■ 16 పేజీలు


## గిరిజన సంస్కృతిని కాపాడుకోవాలి



6

# చీకట్లో వెలుగుల ఖేళీ

## ఘనంగా దీపావళి



సమగ్ర వార్తలు, దృశ్యాలు లోపలి పేజీల్లో

శివోహం.. శివోహం.. ప్రారంభమైన కార్తీక పూజలు..

- దీపకాంతులు విరబూసె.. తారాజువ్వలు ఎగిసె
- అంబరాన్నంటిని దీపావళి సంబురాలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వైభవంగా దీపావళి వేడుకలు
- టపాసుల మోతతో దద్దరిల్లిన పల్లెలు, పట్టణాలు..
- ధనా 'ధన్'.. మోత ■ లక్ష్మీ ప్రసన్నానికి పూజలు
- వెలుగులు పంచిన 'తీపి'. ■ యథేచ్ఛగా జూదం..
- గిరిజన గూడేలు, గ్రామాల్లో దండారీ సందడి
- దండారీ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు..

దీపావళి వెలుగులతో పల్లెలు, పట్టణాలు జిగేల్‌మన్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దీపావళి పండుగ సరికొత్త శోభను సంతరించుకొంది.. భక్తిశ్రద్ధలతో చేసిన పూజలతో లక్ష్మీ దేవి మురిసిపోయింది.. ప్రతీ ఇంటా వెలుగుల కాంతులు విరజిమ్మాయి.. టపాసులు మోగాయి.. పాలు వెల్లువలా ప్రవహించాయి. తీపి రుచులు మైమరిపించాయి.. వ్యాపారులకు 'లక్ష్మీ' కురిసింది.. దాదాపు రూ.6కోట్ల మేర వ్యాపారం జరిగినట్లు అంచనా.. టపాసులు, పూజా సామగ్రి ధరల మోత మోగినా వేడుకలు ఆగలేదు.. పట్టణాలు, పల్లెల్లో దీపావళి పండుగ సంబురాలు అంబరాన్నంటాయి.. చీకటి వెలుగుల రంగేలి దీపావళిని ఘనంగా జరుపుకున్నారు.

## బాసరలో పులి సంచారం

- గత వారం రోజులుగా మండలంలోని ఓని వాగు పరిసర ప్రాంతాల్లో సంచరిస్నున్న పులి..
- భయాందోళనలో రైతులు, ప్రజలు
- పులిని ప్రత్యక్షంగా చూసిన చుట్టుపక్కల జనం



2


బాసర మండల కేంద్రంలో పులి సంచారం స్థానిక ప్రజలను కలవరపెడుతుంది. గతవారం రోజులుగా పులి మండలంలోని ఓని వాగు సరిహద్దు ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు అక్కడ రైతులు తెలుపుతున్నారు. తాజాగా మంగళవారం ఉదయం రోజు వారి పనుల నిమిత్తం మండల కేంద్రానికి వస్తున్న చుట్టుపక్కల గ్రామ ప్రజలు పులిని ప్రత్యక్షంగా చూసి కలవరానికి గురయ్యారు. అక్కడి రైతులు పులి సంచరించిన ప్రాంతంలో పాదముద్రలను చూసి నివ్వెరపోయారు.

## పోలీసు అమరుల సేవలు అజరామరం

ప్రభాత సమాచారం, న్యూస్ నెట్‌వర్క్

మనం కంటినిండా నిద్రపోతున్నామన్నా.. రోడ్లపై రాత్రిపూట కూడా ధైర్యంగా తిరుగుతున్నామన్నా.. కారణం పోలీసులు..! శాంతి భద్రతల పరిరక్షణలో వారి సేవలు అజరామరం..! సంఘ విద్రోహ శక్తుల కుట్రలు చీలుస్తూ.. దొంగల ఆటకట్టిస్తూ.. అనునిత్యం ప్రజలకు రక్షణ కల్పిస్తారు.. విధి నిర్వహణలో కొన్ని కేసులు ఛేదించే క్రమంలో ప్రాణాలు సైతం అర్పిస్తారు.. ఇలా ఎంతో మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు.. వారి స్ఫూర్తిదాయక పోరాటానికి గుర్తుగా మంగళవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఫ్లాగ్ డేను ఆయా జిల్లాల అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు.

- అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటాం
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- అమరవీరుల త్యాగాలు మరువలేనివి
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు, ఎమ్మెల్యేలు, అధికారులు..



## అడవి పంది మాంసం రవాణా

బెజ్జూర్ మండలంలోని పాపన్న పేటలో ఘటన - 8మందిపై కేసు



8

## వైద్య సేవల మెరుగు ఉత్తదే

- ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో రోగులకు అందని సరైన వైద్య
- పట్టించుకోని రిమ్స్ వైద్యులు.. ఆస్పత్రి సిబ్బంది
- 14 రోజులు ఆస్పత్రిలో ఉన్నా.. అందని మెరుగైన వైద్యం..
- చేసేది ఏమీ లేక తిరిగి ఇంటికి వెళ్లిన రోగి
- రిమ్స్ డైరెక్టర్‌కు చెప్పిన పట్టికోలేదని ఆవేదన
- రిమ్స్ డైరెక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ విమర్శలు





## విధినిర్వహణలో అమరులైన పోలీసుల
# త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

**పోలీసు అమరవీరుల సంసర్మణ సభలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**మంచిర్యాల, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు త్యాగం, సేవకు నిజమైన ప్రతీకలు పోలీసులు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కుంటూ ముందుకు వెళ్లే యోధులు. విధినిర్వహణలో అమరులైన దత్యాగాలు ప్రతి ఒక్క రికీ స్ఫూర్తిదాయకమని రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్‌డే)ను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గోన్న రామగుండం పోలీస్ కమిషనర్ తో పాటు మంచిర్యాల జిల్లాల కలెక్టర్ కుమార్ దీపక్ పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఆర్‌జివన్ జిఎం లలిత్ కుమార్, ఏన్టీపీసీ, ఆర్.ఎఫ్ సి.ఎల్ అధికారులు ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ మల్లేశం సారథ్యంలో సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ర చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవ కోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నితీ, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీ రుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అమరవీరుల కుటుంబ సభ్యులకు అందించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ పోలీస్ అండగా ఉంటుందని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే సంబందించిన ప్రభుత్వ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసిపిఎం రమేష్, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఈవో శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు ఆర్ఐలు ఆర్ఎస్ఐలు సిపిఓ సిబ్బంది స్పెషల్ పార్టీ ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బాసర మండలంలో పెద్ద పులి సంచారం



**ముథోల్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

బాసర మండల కేంద్రంలో పులి సంచారం స్థానిక ప్రజలను కలవరపెడుతుంది. గత వారం రోజులుగా పులి మండలంలోని ఓని వాగు సరిహద్దు ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు అక్కడ రైతులు తెలుపుతున్నారు. తాజాగా ఈరోజు ఉదయం రోజు వారి పనుల నిమిత్తం మండల కేంద్రానికి వస్తున్న చుట్టుపక్కల గ్రామ ప్రజలు పులి ని ప్రత్యక్షంగా చూసి కలవరానికి గురయ్యారు. అక్కడే ఉన్న తోటి రైతులతో పులి సంచరించిన ప్రాంతంలోని పాదముద్రలను చూసి నివ్వెరపోయారు. గత వారం రోజులుగా పులి చుట్టుపక్కల ప్రదేశాల్లో సంచరిస్తున్నట్లు అందరు చెబుతున్న మామూలుగా తీసుకున్న బాటసారులు ప్రత్యక్ష సాక్షులు, పులి పాదముద్రలను చూసి షాక్ గురవుతున్నారు. గత కొద్ది రోజులుగా ఉమ్మడి జిల్లాలో పులుల సంచారం కలవరపెడుతున్న విషయం విధితమే. అయితే తాజాగా బాసర పరిసర ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్లు ప్రజలు చెబుతుండడంతో అధికారులు అప్రమత్తమవలసిన సమయం వచ్చింది. గతంలో సైతం పులి సంచరిస్తున్నట్లు రైతులు ప్రజలు చెప్పిన పులి రావడమేంటని మామూలుగా తీసుకున్నారు. అయితే తర్వాత మన పక్క జిల్లా గోదావరి తీరంలోని అల్జాపూర్ గుట్టలపై బోనుల సహాయంతో పులులను పట్టుకున్న తర్వాత తెలిసింది పులుల సంచారం నిజమేనని. ఇప్పుడు కూడా మామూలుగా తీసుకోకుండా పులి జాడను కనుగొనాలని పలువురు కోరుతున్నారు.

## అన్నదాన పథకానికి విరాళం

**ముథోల్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి శాశ్వత అన్నదాన పథకానికి ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన శేఖర్ పుష్పలత దంపతులు రూ.లక్ష విరాళం అందజేశారు. ఆలయ ఈవో అంజనీ దేవికి అన్నదాన పథకం నిమిత్తం ఈ నగదును విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించి, ఆశీర్వచన మండపంలో వేద పండితులచే ఆశీర్వచనం అందించి అమ్మవారి ప్రసాదం అందజేశారు.



## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే.. చర్యలు తప్పవు

**జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ అనిత**

**మంచిర్యాల, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ అనిత పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని హమాలీవాడలోని బస్తీ దవఖానాను అకస్మికంగా తనిఖీ చేశారు. దవఖానలో వైద్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓపీ రిజస్టర్ లో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆసుపత్రిలో పరిశుభ్రత పాటించాలన్నారు. అలాగే వైద్య సిబ్బంది సమయ పాలన పాటించి వైద్య సేవలందించాలన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ.. ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. వారంలో ప్రతి బుధ, శనివారాల్లో వ్యాక్సినేషన్ శిబిరాలు ఏర్పాటు చేసి సరైనా మోతాదులో టీకాలు ఇప్పించేందుకు కృషి చేయాలన్నారు. గర్భిణీ స్త్రీల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేయాలని సూచనలు చేశారు. వంద శాతం ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేలా బాధ్యత తీసుకోవాలన్నారు. తల్లి, బిడ్డల సంక్షేమ కోసం చర్యలు చేపట్టాలన్నారు. సీజెరియన్లు వద్దు సాధారణ ప్రసవాలే ముద్దు అనే నినాదంతో గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పిస్తూ ముందుకెళ్లాలన్నారు. ముఖ్యంగా కీటక జనిత వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ముందస్తు చర్యల్లో భాగంగా డ్రైడే కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు.





## జాతీయ స్థాయిలో..
# ఆదిలాబాద్ ప్రతిభ

**'ఆది కర్మయోగి అభియాన్', 'ధర్తి ఆబా జనభాగి దారీ అభియాన్'లో ఉత్తమ జిల్లాగా గుర్తింపు**


**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అమలవుతున్న "ఆది కర్మయోగి అభియాన్" మరియు "ధర్తి ఆబా జనభాగిదారీ అభియాన్" కార్యక్రమాలలో ఆదిలాబాద్ జిల్లా అగ్రస్థానాన్ని సాధించి ప్రత్యేక గుర్తింపు పొందిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండు జాతీయ స్థాయి కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన రెండు జిల్లాలలో ఆదిలాబాద్ జిల్లా ఒకటిగా నిలవడం గర్వకారణం. జిల్లా స్థాయిలో గిరిజన ప్రాంతాల అభివృద్ధి, కనెక్టివిటీ, ప్రజల భాగస్వామ్యం, స్థానిక వనరుల వినియోగం, గ్రామస్థాయిలో శిక్షణా కార్యక్రమాల సమర్ధవంతమైన అమలు కారణంగానే ఈ విజయాన్ని సాధించగలిగామని తెలిపారు. కేంద్రం నుంచి సర్టిఫికేట్ ఆఫ్ రికగ్నిషన్ అందుకోనున్న ఈ సందర్భం ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి దిశగా తీసుకున్న వినూత్న చర్యలకు నిదర్శనమని కలెక్టర్ అభినందించారు. ఈ విజయానికి గిరిజన సంక్షేమ, ఐటిడిఏ, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, అటవీ శాఖల అధికారులు, సిబ్బంది, క్షేత్రస్థాయి బృందాల సమన్వయ కృషే ప్రధాన కారణమని కలెక్టర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమాల ద్వారా గిరిజన ప్రజల సర్వతోముఖాభివృద్ధి, ఆర్థిక స్వయం సమృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. స్థానిక స్థాయిలో భాగస్వామ్య పాలనను బలోపేతం చేయడం, శిక్షణా కార్యక్రమాల ద్వారా నైపుణ్యాల పెంపుదల లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయడం వల్ల జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం ఆనందకరమని కలెక్టర్ అన్నారు.

## బాసర నుంచి మాహుర్ జాతీయ రహదారి అనుసంధానానికి రూట్ మ్యాప్ సిద్ధం

**ముథోల్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రం నుంచి(మహెూర్) రేణుక మాత మందిరం వరకు రెండు జాతీయ రహదారుల అనుసంధానానికి రూట్ మ్యాప్ సిద్ధమైంది. ఎమ్మెల్యే రామరావ్ పటేల్ జాతీయ రహదారులను అనుసంధానం చేస్తే ఆధ్యాత్మిక మార్గం ఏర్పడుతుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సైతం కలిశారు. దీంతో కేంద్ర ప్రభుత్వం సర్వే చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో రూట్ మ్యాప్‌ను సిద్ధం చేశారు. ఎన్.ఈచ్ -161 బి.బి భైంసా నుండి కుబీర్ ఎన్.ఏచ్-161 ఏహిమయత్‌నగర్ వరకు జాతీయ రహదారి నిర్మాణం జరగనుంది. రహదారుల అనుసంధానంతో టూరిజం అభివృద్ధి చెందుతూ.. భక్తులు రెండు ప్రాంతాలను సందర్శించవచ్చు. రూట్ మ్యాప్ సిద్ధం చేసినందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు.



# కష్టపడి చదివి ఉన్నతంగా రాణించాలి

**కలెక్టర్ రాజర్షి షా - టీజీఎంఆర్ఎస్ జూనియర్ కళాశాల బాలికలు 2లో ఎక్సలెన్స్ సెంటర్ ప్రారంభం**





**ఆదిలాబద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో నిలవాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ గ్రామీణ మండలం బంగారుగూడలోని టీజీఎంఆర్ఎస్ జూనియర్ కాలేజ్‌ను సందర్శించి ఎక్సలెన్స్ సెంటర్ ఆయన ప్రారంభించారు. అనంతరం వృద్ధి, అభివృద్ధికి ప్రతీకగా రూపొందించిన చార్టును కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని, ఐఐటి, నీట్, ఇతర జాతీయ స్థాయి పరీక్షల్లో విజయం సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తును ముందస్తుగా పరిగణనలోకి తీసుకొని టిజిఎంఆర్ఎస్ మెరుగైన అభ్యాసం, సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేకమైన కార్యక్రమాలను అమలు చేస్తుందని కలెక్టర్ వివరించారు. కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా కేప్టెన్ సలీమ్ ఉద్దీన్ లక్ష్యాలు, విజన్, విద్యార్థుల విద్యాసంబంధిత ప్రతిభను, అభి వృద్ధిని ప్రోత్స హించే విధానాలను వివరించారు. రాష్ట్ర ప్ర భుత్వం కల్పి స్తున్న సాంకేతికతను సద్వినియోగం చేసుకొని ఐఐటీ, నీట్, ఇతర జాతీయ స్థాయి పరీక్షల్లో విజయం సాధించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి షేక్ కరీం అహ్మద్, కళాశాల ప్రిన్సిపల్ జి. పల్లవి, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నాణ్యమైన భోజనం అందించాలి

**నిర్మల్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని లక్ష్మణచందా కేజీబీవీ పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులతో విద్యాబోధనపై అడిగి తెలుసుకున్నారు. వంటకాలను పరిశీలించారు. నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు ప్రతిరోజు అందించాలని ఎస్ఓకు సూచించారు. కార్యక్రమంలో ఎస్ఓ నవనీత పాల్గొన్నారు.

# రైజింగ్ విజన్ 2047 సర్వేలో భాగస్వాములు కావాలి

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రైజింగ్ సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం కీలకమని, అందువల్ల “తెలంగాణ రైజింగ్ - 2047” సిటిజన్ సర్వేలో అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల ప్రజలు తమ విలువైన సూచనలు, అభిప్రాయాలను అందజేశారని తెలిపారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకునే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సిటిజన్ సర్వేను ప్రారంభించినట్లు ఆయన వివరించారు. గత వారం ప్రారంభమైన ఈ సర్వే ఈ నెల 25వ తేదీతో ముగుస్తుందని, జిల్లాలోని ప్రజలు www.telangana.gov.in/telanga-narising వెబ్‌సైట్ ద్వారా తమ అమూల్యమైన సలహాలు, సూచనలను నమోదు చేయాలని ఆయన సూచించారు. శక్తివంతమైన, అభివృద్ధి చెందిన తెలంగాణ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు.




## తండ్రిని కొట్టి చంపిన కొడుకు

**జన్నారం, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
మండలంలో సేవాదాస్‌నగర్ మద్యానికి బానిసై కన్న తండ్రిని కొడుకు దారుణంగా హత్య చేశాడు. ఈ హత్య చేసిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ఈ మేరకు లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి ఈ వివరాలను వెల్లడించారు. జన్నారం సేవాదాసునగర్ కాలనీకి చెందిన వ్యక్తి జాదవ్ శంకర్ నాయక్ కొడుకు నూర్సింగ్ నాయక్ మద్యానికి బానిసయ్యాడు. తాగుడు కోసం తరచూ డబ్బులు కావాలని తండ్రిని వేధించేవాడు. ఈ నెల 18 న శంకర్ నాయక్ ఇంట్లో రొట్టెలు చేస్తున్న సమయంలో, నూర్సింగ్ నాయక్ కోపంతో రోకలికర్రతో తండ్రి తల వెనుక భాగంలో బలంగా కొట్టాడు. ఈ దాడి కారణంగా శంకర్ నాయక్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడి పెద్ద కూతురు భూక్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సోమవారం సాయంత్రం నిందితుడు నూర్సింగ్ నాయక్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని లక్షెట్టిపేట కోర్టు జడ్జి ఎదుట హాజరు పరచగా, జడ్జి రిమాండ్ విధించడంతో నిందితుడిని జైలుకు పంపినట్లు సీఐ రమణమూర్తి తెలిపారు.

## గోవర్ధన్ గుట్టపై గోమాతకు పూజలు

**నార్నూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
దీపావళి పండుగను పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, గాదిగూడ మండలంలో మంగళవారం ఆదివాసులు గోవర్ధన్ గుట్టలపై గోమాతలకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం తినిపించారు. గుస్సాడీలకు, పశుకాపరి, పశుపోషకులు నూతన వస్త్రాలతో పాటు కానుకలు అందించారు. ఒకరికి ఒకరు ఆ లింగనం చేసుకొని దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు మెస్రం రూప్ దేవ్, ఇంద్రవెల్లి మార్కెట్ వైస్ మాజీ చైర్మన్ తోడసం నాగోరావ్, మాజీ ఉప సర్పంచ్ రాయి సీడం రూప్ దేవ్, మెస్రం మోతిరామ్ పటేల్, కోటక్ నానాజీ, సీతారాం, పవన్ కుమార్, తానాజీ, భీం రావ్, శేఖర్ బాబు, నాందేవ్, రవి, రామేశ్వర్ తదితరులు ఉన్నారు.



# పోడు, సాగు పట్టాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

## రైతు సంఘం అధ్యక్షుడు దుర్గం రాజేష్




**మంచిర్యాల, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
పోడు భూములు సాగు చేసే రైతులకు పట్టాలు అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) మండల కమిటీ అధ్యక్షుడు దుర్గం రాజేష్ అన్నారు. మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. మంచిర్యాల జిల్లా భీమిని మండలం అక్కలపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెందిన నిరుపేద రైతులు గత 50 సంవత్సరాలుగా పోడు భూములను సాగు చేస్తూ జీవనోపాధి సాగిస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో పోడు రైతులకు ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేరా లేదన్నారు.కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా కళ్ళు తెరిచి పోడు రైతులకు పట్టాల పరిష్కారం చూపాలన్నారు. పోడు భూములు సాగు చేసే రైతన్నలకు ప్రభుత్వం పట్టాలిస్తామని చెప్పినా ఇప్పటివరకు పోడు సమస్యపై పట్టించుకోలేదన్నారు. పోడు భూములు సాగు చేసే రైతులకు పట్టా పాసు పుస్తకాలు కల్పించకపోవడంతో ప్రభుత్వ పథకాలు అందని ద్రాక్షగానే మిగిలాయన్నారు. పంటలు సాగు చేసేందుకు షావుకారుల వద్ద మధ్య దళారులను ఆశ్రయించి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని అన్నారు. ప్రభుత్వం పోడు రైతుల కు పట్టా పాసు పుస్తకాలు ఇప్పిస్తే బ్యాంకుల్లో పంట రుణాలు పొందేందుకు వీలు ఉంటుందన్నారు. అప్పులు తెచ్చి పంట చేసిన రైతులకు అకాల వర్షాల వలన పంటలు దెబ్బ తినడంతో రైతన్నలు దిక్కు తోచని పరిస్థితిలో దీనస్థితిలో ఉన్నారని అన్నారు. చివరికి పంట దిగుబడి రాక ఉన్న పంటను అమ్ముకోవడానికి గిట్టుబాటు ధర లేకపోవడంతో అప్పుల పాలైన రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి పోడు భూముల పట్టాల విషయంపై కార్యాచరణ రూపొందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పోడు రైతుల దండుతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ చప్పిడి. అన్నారావు,దుర్గం. ఇస్తారీ, జుమ్మిడి. శ్యాం, చిన్నయ్య, జాడి. పోచయ్య, పెంటయ్య, సువాస్, బుద్దుల్, నజీర్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ వ్యవస్థ బలోపేతానికి ‘పాలన పథకం’ కీలకం



**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బలరాక్షక్ భవన్‌లో మంగళవారం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో “పాలన పథకం”పై ఐసీడీఎస్ సిబ్బందికి ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలన పథకం లక్ష్యాలు, అమలు విధానం, డేటా సేకరణ పద్ధతులు, మొబైల్ అప్లికేషన్ వినియోగం తదితర అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర లీడ్ రాజారామ్ ప్రసాద్, ప్రోగ్రామ్ అధికారి మాణికప్ప ప్రధాన శిక్షణదారులుగా పాల్గొన్నారు. అనంతరం వారు రిక్షా కాలనీ, సంజయ్ నగర్, మహాలక్ష్మి వాడ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, కేంద్రాల పనితీరును పరిశీలించారు. పాలన పథకం అమలు పురోగతిని కలెక్టర్‌కు వివరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాలన పథ కం అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని, పిల్లలు, గర్భిణీలకు శారీరక, మానసిక అభివృద్ధికి సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి మిల్క, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్, సీడీపీఓలు సౌందర్య, శారద, ఉమాదేవి, నర్సమ్మ, వినూత్న, డీఎంసీ యశోద, సూపర్వైజర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

## కుమ్రంభీం ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్
## ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం
## నివాళులు అర్పించిన అమరుల కుటుంబ సభ్యులు



**ఆసిఫాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
పోలీసు అమర వీరుల తాగ్యాలు మరువలేనివని, వారి త్యాగాన్ని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని ఏఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీసు అమర వీరుల సంస్మరణ దినం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్, అమర వీరుల కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఎస్పీ పోలీసుల గౌరవందనం స్వీకరించారు. జ్యోతి ప్రజ్వలన చేసి అమర వీరుల కుటుంబ సభ్యులను పలు కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అక్టోబరు 21ని దేశ వ్యాప్తంగా పోలీసు అమర వీరుల సంస్మరణ దినంగా జరుపుకుంటామని చెప్పారు. ప్రజల భద్రత కోసం ప్రాణ త్యాగం చేసిన పోలీసు వీరులను ఈ రోజు స్మరించుకోవడం మన గౌరవకర్తవ్యమన్నారు. పోలీసులు ఎండనక, వాననక ప్రజల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. అనంతరం కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్ దేశ వ్యాప్తంగా వీర మరణం పొందిన పోలీసుల పేర్లను చదివి వినిపించారు. అనంతరం పోలీసు అమర వీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి 2నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఆర్ఐ పెద్దన్న జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు విజయశంకర్‌రెడ్డి, సీఐ రాణా ప్రతాప్, బాలాజీ వరప్రసాద్, అంజన్న, శ్రీధర్, పాల్గొన్నారు.



# అయోడిన్ ఉప్పుతో ఆరోగ్యం

**బెజ్జూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండలంలోని సలగుపల్లి గ్రామంలో ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బెజ్జూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సబ్ సెంటర్లో అయోడిన్ ఉప్పు వాడండి ఆరోగ్యంగా ఉండండి అంటూ నినాదాలు చేస్తూ విధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అధిక మోతాదులో ఉప్పును వాడకూడదని సూచించారు. ప్రజలు అయోడిన్ ఉప్పు మాత్రమే వాడాలన్నారు. ఏఎన్ఎం మంజుల, మాజీ సర్పంచ్ విశ్వేశ్వర్, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

## తలమడుగు వ్యవసాయ
# సొసైటీలో లక్ష్మీ పూజలు



**తలమడుగు, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
తలమడుగు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సోమవారం రోజు సొసైటీ చైర్మన్ ముడుపు దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా లక్ష్మీదేవి పూజా కార్యక్రమాన్ని మంత్రోచ్చారణాల నడుమ లక్ష్మీదేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల రైతులంతా అధిక లాభంలో అధిక దిగుబడి సాధించాలని సుఖసంతోషాలతో ఎల్లప్పుడూ జీవించాలని చైర్మన్ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నల్ల పద్మాకర్ రెడ్డి, సొసైటీ సీఈవో మోతే శ్రీనివాస్, డైరెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది సాగర్, భీంరావ్, గంగయ్య, సత్యనారాయణ, భరత్ తదితరులున్నారు.

## మొక్కజొన్న కొనుగోలు
# కేంద్రం ప్రారంభం

**నార్నూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
మార్క్ ఫెడ్ సౌజన్యంతో సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్క జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం 2400 రూపాయలు మద్దతు ధర నిర్ణయించిందని తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతీ, సహకార సంఘం ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరాం నాయక్, సహకార సంఘం డైరెక్టర్లు, సీఈఓ గణేష్ రైతులు పాల్గొన్నారు.



# నార్నూర్‌లో భారీ వర్షం.. దెబ్బతిన్న పంటలు



**నార్నూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలో మంగళవారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. దాదాపు రెండు గంటలపాటు వర్షం ఎడతెరిపి లేకుండా కురిసింది. వారం రోజులు వర్షం కురువకపోవడంతో మక్క, సోయా, మినుము, పెసరు వంటి పంటలు చేతికి వచ్చాయి. ప్రస్తుతం పత్తి పంట చేతికి వచ్చే సమయంలో వర్షం కురవడంతో పత్తి పంటకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు పేర్కొంటున్నారు. కనీసం చేసిన అప్పులైన తీరుతాయో లేవో అని అనుమానంతో ఆందోళనకు గురవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతు భరోసా ద్వారా ఆదుకుంటే యాసంగి పంట అయినా సాగు చేసుకోవచ్చని రైతులు అభిప్రాయపడుతున్నారు. పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# నిందితుడికి కఠిన శిక్ష విధించాలి



**ఆసిఫాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
దహేగాం మండలంలోని గేర్రె గ్రామంలో నిండు గర్భవతి అయిన గిరిజన యువతి తలండి శ్రావణి (రాణి)ని ఆమెకు మామయ్య అయిన శివార్ల సత్తయ్య గొడ్డలితో అత్యంత క్రూరంగా హత్య చేసిన ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. హత్య ఘటనపై సోమవారం గ్రామాన్ని సందర్శించిన కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్), ట్యాగ్స్ జిల్లా నాయకులు శ్రావణి కుటుంబాన్ని పరామర్శించి, న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ మాట్లాడుతూ... ఇది కేవలం హత్య కాదు ఇది కుల దురహంకార హత్య అని , గర్భవతిని తెలిసి కూడా విచక్షణ లేకుండా హత్య చేసిన సత్తయ్యతో పాటు ఇతర పాత్రధారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, ప్రత్యేక కోర్టులో విచారించాలి," అని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కులహత్యలు పెరిగిపోతున్నప్పటికీ ప్రభుత్వం చట్టసరైన రక్షణ కల్పించడంలో విఫలమవుతోందని ఆయన విమర్శించారు. కులాంతర వివాహితుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం రూపొందించాలన్నారు.

# మార్కెట్ యార్డులో దుర్వాసన



**నార్నూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని ఉప మార్కెట్ యార్డులో దుర్వాసన వెదజల్లుతున్నది. దీంతో మక్క కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేందుకు వచ్చిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు వాసన తట్టుకోలేక ముక్కులు మూసుకుని సమావేశాన్ని కొనసాగించారు. మార్కెట్ పరిసర ప్రాంతంలో విపరీతంగా పెరిగిన పిచ్చి మొక్కలు, పశువులను వధించి పడేస్తున్న వ్యర్థాలను, మందుబాబులు మద్యం సేవించి పడేసిన సీసాలు, ఆవరణలోనే మల విసర్జన చేస్తుండడంతో ఎందుకు పట్టించుకోవడం లేదని మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్‌ను నిలదీశారు. ఉప మార్కెట్ యార్డుకు వచ్చే ఆదాయం ఎక్కడికి వెళ్తున్నదని ప్రశ్నించారు. కనీస సౌకర్యాలు లేక రైతులు ఇబ్బంది పడవలసిన పరిస్థితి ఉందని ఆరోపించారు. కనీసం గేటు మరమ్మతు చేపట్టని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందా అంటూ పలువురు నాయకులు మండిపడ్డారు. ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి మార్కెట్ యార్డులో వసతులతో పాటు పరిసరాలను శుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించేలా చూడాలని ప్రారంభానికి వచ్చిన నాయకులు అభిప్రాయపడ్డారు.



## పోలీసు అమరవీరుల
# త్యాగాలు మరువలేనివి
### బెల్లంపల్లి ఏసిపి రవికుమార్

**బెల్లంపల్లి, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
విధి నిర్వహణలో పోలీసు అమరవీరులు చూపిన తెగువ, త్యాగాలు మరువలేనివని బెల్లంపల్లి ఏసిపి ఏ.రవికుమార్ అన్నారు. మంగళవారం పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా అమరవీరుల స్మృతి కేంద్రం వద్ద వివిధ సంఘటనల్లో అసువులు బాసిన పోలీసులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏసీపి రవికుమార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీసులు ఎప్పుడూ ముందుండాలన్నారు. ప్రజల రక్షణ, ఆస్తుల పరిరక్షణ ధ్యేయంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందుతూ పోలీసు శాఖకు గుర్తింపు తేవాలని పిలుపునిచ్చారు.

# దీపావళి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే



**లక్షెట్టిపేట, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఊత్కూర్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు ప్రతి షాపుకు వెళ్లి వ్యాపారస్తులకు బీఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ రావులు సోమవారం సా 1యంత్రం వ్యాపారస్తులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్లు లింగయ్య. శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచుచిన్నయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, మాజీ వైస్ చైర్మన్ పాడేటి శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రాణహిత నదిలో గల్లంతైన
# యువకుడి మృతదేహం లభ్యం

**కోటపల్లి, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
రొయ్యలపల్లి గ్రామానికి చెందిన యువకుడు శ్రీశైలం మృతదేహం లభ్యమైంది. సోమవారం ప్రాణహిత నదిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో గల్లంతైన విషయం తెలిసిందే. రెస్క్యూ టీం గాలింపు చర్యలు చేపట్టారు. అర్జునగుట్ట వద్ద మంగళవారం మృతదేహం లభ్యమైనట్లు రెస్క్యూ టీం సభ్యులు వెల్లడించారు.

# ధాన్యం కొనుగోళ్లు పగడ్బందీగా చేపట్టాలి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





నిర్మల్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)
జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణ తదితర అంశాలపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి కోత ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సన్న, దొడ్డు రకాల ధాన్యం కోసం వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కేంద్రాల్లో తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో ముందుగా పరిశీలించాలని, ప్రతి వేయింగ్ మిషన్‌కి తప్పనిసరిగా స్టాంపింగ్ చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలు గ్రామాల సమీపంలో ఏర్పాటు చేసి రైతులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. టార్పలిన్‌లు, గన్ని సంచులు సరిపడా అందుబాటులో ఉంచాలని, లారీలు, కూలీల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమ చేయడంలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అవసరమైతే కంట్రోల్ రూమ్ నంబర్ 918 2958858ను సంప్రదించవచ్చని తెలిపారు. కొనుగోలు ఏజెన్సీల సిబ్బందికి తగిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, హార్వెస్టర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మార్గదర్శకాలు ఇవ్వాలని ఆదేశించారు. రోజువారీగా వరి ధాన్యం కొనుగోలు వివరాలను తమకు అందజేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్, పౌర సరఫరాల అధికారి రాజేందర్ పాల్గొన్నారు.



# బాధ్యతల స్వీకరణ

మంచిర్యాల, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)
జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిగా భాగ్యవతి మంగళవారం పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి




నార్నూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)
ఆదిలాబాద్ పట్టణంలో బుధవారం నుంచి పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవ వేడుకలు జరగనున్నాయి. ఇందులో భాగంగా నేడు జిల్లా కేంద్రంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్ వద్ద పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం ఉంటుందని నార్నూర్ ఎస్సై అఖిల్ మంగళవారం ప్రకటించారు. దీంతో యువత, ప్రజలు హాజరై విజయవంతం చేయాలన్నారు.


# ఎంపీని కలిసిన బీజేపీ నాయకులు



ఉట్నూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)
ఉట్నూర్ మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు ఆదిలాబాద్ ఎంపీ జి.నగేష్‌ను కలిశారు. ఎంపీ పుట్టినరోజు కావడంతో మంగళవారం మధ్యాహ్నం ఆదిలాబాద్ క్యాంపు కార్యాలయంలో ఎంపీని వారు కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేష్, బాలాజీ, రాజలింగు, దీపక్,దిలీప్ మొరే పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను కలిసిన ముత్నూర్ నాయకులు

గుడిహత్నూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)
గుడిహత్నూర్ మండలంలోని ముత్నూర్ గ్రామ నాయకులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను క్యాంపు కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సత్కరించి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.



# 25వ తేదీలోగా సిటిజన్ సర్వేలో పాల్గొనాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)
తెలంగాణ రైజింగ్ విజన్ 2047లో భాగంగా మీ స్వరం – మీ దార్శనికత – మా భవిష్యత్తు నినాదంతో రాష్ట్ర పౌరులు రాష్ట్ర పురోగతిని ఊహించుకునే అంశాన్ని ప్రభుత్వంతో పంచుకోవాలనే ఉద్దేశంతో చేపట్టిన సిటిజన్ సర్వే కార్యక్రమంలో ఈ నెల 25వ తేదీలోగా పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 2047 నాటికి భారతదేశం 100 సంవత్సరాల స్వాతంత్రం జరుపుకునే నాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, రూపొందించే దీర్ఘకాలిక రోడ్డు మ్యాప్ – తెలంగాణ రైజింగ్ విజన్ – 2047 అంశాలతో డాక్యుమెంటరీ తయారీలో భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐ. లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, రాష్ట్రంలోని ప్రతి ఉద్యోగి ఈ సర్వేలో పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీ లోగా విజన్ 2047 సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రానున్న రోజులలో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం రూపొందిస్తున్న తెలంగాణ రైజింగ్ విజన్ – 2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని, ఇందు కొరకు www.telangana.gov.in/telanganarising వెబ్ సైట్‌లో సందర్శించాలని తెలిపారు.




# సేవకు నిజమైన ప్రతీకలు పోలీసులు

## 1 టౌన్ ఎస్‌హెచ్‌ఓ శ్రీనివాస రావు

బెల్లంపల్లి, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)
శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు త్యాగం, సేవకు నిజమైన ప్రతీకలు పోలీసులు అని 1 టౌన్ ఎస్ హెచ్ ఓ శ్రీనివాసరావు అన్నారు. పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ బెల్లంపల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ముందుకు వెళుతున్నామన్నారు. విధి నిర్వహణలో అమరులైన పోలీస్ త్యాగాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ, రాజకీయ,ప్రజా, స్వచ్ఛందా సంస్థల ప్రతి నిధులు పాల్గొన్నారు.

# పాలంబాట రోడ్డుకు శంకుస్థాపన

చింతలమానేపల్లి, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)
మండలంలోని రవీంద్రనగర్ – 1 గ్రామంలో ముజుందార్ చేను నుండి కేస్లాపూర్ రోడ్డు వరకు జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ. 15 లక్షల అంచనాతో మంజూరైన పొలంబాట రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమైన జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేలకు , పొలాలకు గ్రావెల్ రోడ్లు వేస్తున్నామని, ప్రతి గ్రామంలో 2 కిలోమీటర్లకు తక్కువ కాకుండా రోడ్లు నిర్మించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు.



# పోలీసు అమరవీరుల త్యాగాలు మరవలేనివి



ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)
శాంతిభద్రతలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంలో పోలీసులది కీలక పాత్ర అని, విధినిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరులైన పోలీసుల సేవలు సమాజం ఎప్పటికీ మరిచిపోదని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని పరేడ్ మైదానంలోని పోలీసు అమరవీరుల స్థూపానికి కాంగ్రెస్ నేతలతో కలిసి నివాళులు అర్పించారు. వారి సేవలను గుర్తుచేసుకుంటూ అంజలి ఘటించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణాలు వదిలిన పోలీసు అమరవీరుల త్యాగనిరతి చిరస్మరణీయమన్నారు. పోలీసు అమరవీరుల స్ఫూర్తితో శాంతిభద్రతల పర్యవేక్షణకు ఎలాంటి విఘాతం తలెత్తకుండా ప్రజలకు రక్షణగా నిలిచి పోలీసుశాఖ మరెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, రెండ్ల రాజన్న, అలీమ్, సమీఉల్లా ఖాన్, రాజు, మమ్మద్, మన్సూర్ ఖాన్, కొరటి ప్రభాకర్, స్క్ ఫయూమ్, షేక్ రహిమోదిన్, పోచన్న, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో పలువురు బీజేపీ నాయకుల చేరిక



బెజ్జూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)
బెజ్జూర్ మండలం సులుగుపల్లి, సలుగుపల్లి గ్రామాల నుంచి ప్రముఖ బీజేపీ నాయకులు ఆత్రం రామయ్య, మహేందర్, రవిప్రసాద్, నారాయణ మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే కోనేరు కొనప్ప కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# తెలంగాణ రైజింగ్ - 2047 "సిటిజన్ సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

## ప్రజలకు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపు



**నిర్మల్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 'సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని అన్నారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందజేశారని పేర్కొన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని తెలిపారు. www.telangana.gov.in /telanganarising అనే వెబ్ సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను పొందుపరచాలని అన్నారు. శక్తివంతమైన తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.



## భారీ కొండచిలువ కలకలం

**లక్షెట్టిపేట, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో సోమవారం పది అడుగుల కొండచిలువ కలకలం సృష్టించింది. గ్రామంలోని డంపింగ్ యార్డ్ వద్ద కొండచిలువ వుందని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు లక్షెట్టిపేట అటవీ శాఖ పరిధిలోని పెద్దంపేట సెక్షన్ అధికారి అల్తాఫ్ హుస్సేన్, బీట్ అధికారి రాజశేఖర్, చంద్ర శేఖర్, ముజ్జు, స్నేక్ క్యాచర్ అబ్బుషెక్ వెళ్ళి కొండచిలువను రెస్క్యూ చేసి చెల్లంపేట అటవీ ప్రాంతంలో వదిలి పెట్టడం జరిగిందని తెలిపారు.

## సోషల్ మీడియాలో పోస్టు చేసిన వ్యక్తి రిమాండ్



**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టూటౌన్ సీఐ నాగరాజు తెలిపారు. మంగళవారం టూటౌన్‌లో వివరాలను వెల్లడించారు. ఆదిలాబాద్ పట్టణంలోని బొక్కల్‌గూడకు చెందిన అబ్దుల్ రషీద్ అలియాస్ రషీద్ ఖాన్ పాత వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేశాడు. పోలీసులు ఓ వ్యక్తిని కొట్టినట్లు ఉన్న ఈ వీడియో పోస్టు చేయడంతో ఆయనపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. విద్వేశాలను రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రూప్ అడ్మిన్లు ఇలాంటి పోస్టులు పెట్టకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## బీసీలకు 18 డీసీసీ అధ్యక్ష పదవులు ఇవ్వాలి

**మంచిర్యాల, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో నూతనంగా నియమించనున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవుల్లో 50 శాతం బీసీలకు అవకాశం కల్పించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం మంచిర్యాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జనాభా ప్రాతిపదికన బీసీలకు 18 డీసీసీ అధ్యక్ష పదవులు ఇవ్వాలని కోరారు.



# ఘనంగా దీపావళి వేడుకలు



**మందమర్రి, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

దీపావళి పర్వదినం వేడుకలు పట్టణంలో మండలంలోని గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని తమ ఇంటి ఆవరణలో గుమ్మాలకు మామిడి తోరణాలు, పూలతో, రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి , మట్టి ప్రమిదలతో దీపాలు వెలి గించారు. వర్తక వాణిజ కేంద్రాలు వివిధ పరిశ్రమల్లో గృహాల్లో భక్తిశ్రద్ధలతో లక్ష్మీ పూజలు నిర్వహించి టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. విద్యుత్ దీపాలతో, టపాసుల మోతలతో పట్టణంలో దీపావళి పండుగ ఘనంగా నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా జరుపుకునే దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో నరకాసుర వధ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలోని శ్రీ వన దుర్గాదేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నరకాసుర వద వేడుకలు వైభవంగా నిర్వహించారు. దీపావళి పండుగ సందర్భంగా సోమవారం రాత్రి ఆలయం ఆవరణలో ప్రతిష్టించిన నరకాసురునికి ఆలయ కమిటీ సభ్యులు టపాసులతో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పట్టణంలో తొలిసారిగా నరకాసుర వధ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, రానున్న రోజుల్లో మరింత గొప్పగా కార్యక్రమం చేపట్టడం జరుగు తుందన్నారు.పట్టణంలో ఏర్పాటు చేసిన నరకాసుర వద కార్యక్రమాన్ని వీక్షించేందుకు పట్టణ ప్రజలు, కాలనీవాసులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని తిలకించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రోటిగూడ గల్ఫ్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌కు ఘనసన్మానం



**జన్నారం, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

మండలంలోని రోటిగూడ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ పాలజి శ్రీనివాస్ ని, గ్రామంలోని శివశక్తి సామాజిక సంక్షేమ సంస్థ రోటిగూడ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గత కొన్ని సంవత్సరాలుగా గల్ఫ్ దేశాల్లో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో, ముఖ్యంగా అక్కడ మరణించిన కార్మికుల మృతదేహాలను వారి కుటుంబాలకు చేరవేయడంలో, శ్రీనివాస్ కీలక పాత్ర పోషిస్తూ మానవతా సేవలో ముందుంటున్నారు. అలాగే గల్ఫ్‌లో చిక్కుకున్న లేదా ఆపదలో ఉన్న కార్మికులకు సహాయం చేయడం, వారి కుటుంబాలకు ఆర్థిక, సామాజిక భరోసా కల్పించడం వంటి సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నారు. రోటిగూడ గ్రామానికి చెందిన గల్ఫ్ కమిటీ మరియు శివశక్తి సామాజిక సంక్షేమ కమిటీ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ, గ్రామ ప్రజల మన్ననలు పొందిన శ్రీనివాస్ ని సన్మానించడం పట్ల సంస్థ సభ్యులు గర్వంగా భావించారు, ఈ సందర్భంగా శివశక్తి సామాజిక సంక్షేమ సంస్థ అడ్మిన్ సేపురి గోపాల్ మాట్లాడుతూ, "పాలజి శ్రీనివాస్ స్వార్ధరహితంగా చేస్తున్న సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శం. గల్ఫ్‌లో పనిచేసే మా గ్రామ కార్మికుల సమస్యలను ప్రభుత్వ స్థాయిలో కూడా గుర్తింపుపొందేలా ఆయన కృషి చేస్తున్నారు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, విరాళదాతలు, యువత మరియు కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీనివాస్ ని శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు.



## ప్రతి ఉద్యోగి వివరాలు నమోదు చేసుకోవాలి

### జిల్లా ఖజానా శాఖ సహాయ సంచాలకులు భానుమతి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ఆర్థిక శాఖ ఆదేశాల మేరకు ఖజానా శాఖ నుండి వేతనాలు తీసుకుంటున్న జిల్లాలో పనిచేసే ప్రతి ఉద్యోగి పోర్టల్ లోని హెచ్.ఆర్. మాడ్యూల్ లో తమ వివరాలు ఈనెల 22లోగా నమోదు చేసుకోవాలని జిల్లా ఖజానా శాఖ సహాయ సంచాలకులు జి. భానుమతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఉద్యోగి తమ ఆధార్ కార్డు, పాన్ కార్డు, చరవాణి నెంబర్ నవీకరించుకోవాలని, అన్ని వివరాలు నమోదు చేసుకున్న తర్వాత అక్టోబర్ నెలకు సంబంధించిన వేతన బిల్లులు ప్రాసెస్ చేసుకోవాలని, ఒకవేళ వివరాలు నమోదు చేసుకోనట్లయితే డి.డి.ఓ. లకు అక్టోబర్ నెలకు సంబంధించిన వేతనాల బిల్లులు ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. పోర్టల్ లో ఓపెన్ కాదని తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలను డి.డి.ఓ.లు కచ్చితంగా నమోదు చేయాలని, వివరాలు నవీకరించుకోని వారికి అక్టోబర్ నెలకు సంబంధించిన వేతనాలు మంజూరు కావని తెలిపారు. సి.పి.ఎస్. పరిధిలో వచ్చే ఉద్యోగులు సైతం తమ వివరాలు పర్మనెంట్ రిటైర్మెంట్ అకౌంట్‌కు అనుసంధానం చేసుకోవాలని, బ్యాంకు ఖాతా నంబరు, ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్, జిమెయిల్ అడ్రస్, చరవాణి నెంబర్ అనుసంధానం చేసుకోవాలన్నారు.

## రైతుల నిర్లక్ష్యం.. వాహనదారుడికి గాయాలు

**లోకేశ్వరం, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

రైతుల నిర్లక్ష్యం కారణంగా ఓ వాహనదారుడికి తీవ్ర గాయం చోటు చేసుకుంది. ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. పిప్రి గ్రామానికి చెందిన పాడిద వినోద్ సోమవారం రాత్రి భార్య పిల్లలతో కలిసి ద్విచక్ర వాహనంపై లోకేశ్వరం నుండి పిప్రి గ్రామానికి వెళ్తున్నారు. నగర్ తాండా గ్రామానికి చెందిన రాథోడ్ సుభాష్ అనే రైతు లోకేశ్వరం - నందిపేట్ రోడ్డుపై మొహాల ఎక్స్ రోడ్డు సమీపంలో రోడ్డుపై మొక్కజొన్నలు ఆరబెట్టాడు. ఇక రాత్రివేళ కనిపించకపోవడంతో ద్విచక్ర వాహనం వాటిపై కి దూసుకెళ్లి అదుపు తప్పడంతో కింద పడగా వినోద్‌కు గాయాలయ్యాయి. అతని భార్య లత ఫిర్యాదు మేరకు రైతుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

**రైతులు రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టొద్దు : ఎస్సై అశోక్**

వ్యవసాయ ఉత్పత్తులు రోడ్ల పై ఆరబెట్టొద్దని పదే పదే చెబుతున్నా రైతులు వినిపించుకోవడం లేదన్నారు. రోడ్లపై వ్యవసాయ ఉత్పత్తులు ఆరబెట్టొద్దన్నారు.



## విద్యుత్ వెలుగుల్లో సోమేశ్వరాలయం

**బెల్లంపల్లి, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

దీపావళి పండుగ, కార్తీక మాసం సందర్భంగా బెల్లంపల్లి మండలంలోని చంద్రవెల్లి సోమేశ్వరాలయం విద్యుత్ కాంతుల్లో వెలుగులీనుతుంది. ప్రతి సంవత్సరం సోమేశ్వరాలయంలో గ్రామస్తులు దీపావళి వేడుకలను వైభవంగా జరుపుకుంటారు. దీపాలంకరణతో పాటు విద్యుత్ వెలుగులతో ఈ శివాలయం తన ప్రత్యేకతను చాటుకుంటుంది. గ్రామ ప్రారంభంలో గల ఆంజనేయుని విగ్రహం వద్ద గ్రామస్తులు చేసిన దీపాలంకరణ ఆధ్యాత్మిక శోభను చాటుతుంది.

## అడవి పంది మాంసం రవాణా

### 8 మంది పై కేసు నమోదు



**బెజ్జూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

అడవి పంది మాంసం రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదైన ఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. ఎఫ్ఆర్ఓ ముసవీర్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రాణహిత చెరువు పరిసర ప్రాంతాల నుంచి బెజ్జూర్ మండలం పాపన్నపేట గ్రామానికి చెందిన నలుగురు, తలాయి గ్రామానికి చెందిన నలుగురు అడవి పంది మాంసం తీసుకువస్తుండగా తలాయి సమీపంలో అటవీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో వారి వద్ద ఉన్న మాంసంను స్వాధీనం చేసుకున్నారు. 8 మంది పై కేసు నమోదు చేశారు. అడవి పందిని ఎవరైనా చంపినా.. ఎవరైనా అక్రమ రవాణా చేసినా వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు ఎఫ్ఆర్ఓ ముసవీర్. అడవి పందిని ఎవరు చంపారనే కోణంలో విచారణ చేపడుతున్నట్టు వెల్లడించారు.

### ప్రజల అభిప్రాయాల మేరకే

## డీసీసీ అధ్యక్ష పదవి ఖరారు చేయాలి

**బెల్లంపల్లి, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**



కాంగ్రెస్ అధిష్టానం ప్రజల అభిప్రాయాలను, కష్టకాలంలో పార్టీని కాపాడిన నాయకుల పనితీరును దృష్టిలో పెట్టుకొని డీసీసీ పదవికి అధ్యక్షుడిని ఖరారు చేయాలని బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ భాయ్, నాయకులు షకీల్ బాయ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తొంగల, ఆడెపు మహేష్, మహమ్మద్ అస్లం, గుంపుల శంకర్, అచ్చశివ, బూట్ల వెంకటలక్ష్మిలు కోరుతున్నారు. అధిష్టానం డీసీసీ పదవి కోసం అభ్యర్థుల దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించాలని కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన మంచిర్యాల ఎమ్మెల్యే దంపతులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, సురేఖలు పార్టీలో నైరశ్యానికి గురైన విద్యార్థులు, రైతులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మనోధైర్యాన్ని నింపి జిల్లాలో కాంగ్రెస్ జెండాను ఎగరేసిన విషయాన్ని అధిష్టానం పరిశీలనలోకి తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు ఇంద్రవెల్లి సభను కొక్కిరాల దంపతులు దిగ్విజయం చేసిన విషయాన్ని పార్టీ పెద్దలు పునరాలోచించాలని వారు కోరారు.

# ఘనంగా దీపావళి వేడుకలు



**మందమర్రి, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

దీపావళి పర్వదినం వేడుకలు పట్టణంలో మండలంలోని గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని తమ ఇంటి ఆవరణలో గుమ్మాలకు మామిడి తోరణాలు, పూలతో, రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి , మట్టి ప్రమిదలతో దీపాలు వెలి గించారు. వర్తక వాణిజ కేంద్రాలు వివిధ పరిశ్రమల్లో గృహాల్లో భక్తిశ్రద్ధలతో లక్ష్మీ పూజలు నిర్వహించి టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. విద్యుత్ దీపాలతో, టపాసుల మోతలతో పట్టణంలో దీపావళి పండుగ ఘనంగా నిర్వహించారు.

**ఆకట్టుకున్న నరకాసుర వధ...**

చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా జరుపుకునే దీపావళి పర్వదినాన్ని పురస్కరించు కొని పట్టణంలో నరకాసుర వధ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలోని శ్రీ వన దుర్గాదేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నరకాసుర వద వేడుకలు వైభవంగా నిర్వహించారు. దీపావళి పండుగ సందర్భంగా సోమవారం రాత్రి ఆలయం ఆవరణలో ప్రతిష్ఠించిన నరకాసురునికి ఆలయ కమిటీ సభ్యులు టపాసులతో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పట్టణంలో తొలిసారిగా నరకాసుర వధ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, రానున్న రోజుల్లో మరింత గొప్పగా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు.పట్టణంలో ఏర్పాటు చేసిన నరకాసుర వద కార్యక్రమాన్ని వీక్షించేందుకు పట్టణ ప్రజలు, కాలనీవాసులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున పట్టణ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.





# అంతరించిపోతున్న ప్రాచీన కళలను కాపాడుకోవాలి

**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

అంతరించిపోతున్న ప్రాచీన కళలకు జీవం పోస్తూ.. వాటిని కాపాడుతుండడం గర్వకారణమని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. రూరల్ మండలంలోని జందాపూర్ గ్రామంలో జడకొప్పులాట వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ప్రదర్శనను తిలకించారు. నాయకులు సంతోష్ రావు, గంగాధర్, సతీష్ తదితరులున్నారు.





**'జడ కొప్పులాటలో పాల్గొన్న ఎమ్మెల్యే...**

ఆదిలాబాద్ రూరల్ మండలంలోని జందపూర్ గ్రామంలో జడ కొప్పులాట ముగింపు వేడుకలను మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించారు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని స్థానికులతో కలిసి కోలాటం వేసి సందడి చేశారు. గ్రామస్తులందరూ సమిష్టిగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు.




### ఎస్సార్పీ ఓసీ బీఎంఎస్ ఫిట్

## సెక్రటరీగా నాగార్జున

**శ్రీరాంపూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్ ఓపెన్ కాస్టు నూతన పిట్ కార్యదర్శిగా కొర్ర నాగార్జున నాయక్‌ను నియమిస్తున్నట్లు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు నాతాడి శ్రీధర్ రెడ్డి మంగళవారం ప్రకటించారు. మంగళ వారం నిర్వహించిన శ్రీరాంపూర్ ఏరియా, శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై కార్మిక సమస్యలపై మాట్లాడి నియామక పత్రాన్ని నాగార్జున నాయక్‌కు అందజేశారు. పదవులు కార్మికులకు సేవ చేయడానికే గాని ఆధిపత్యం చలాయించడానికి కాదని, సంస్థ పరిరక్షణతో పాటు కార్మికుల సంక్షేమానికి పాటుపడాలని సూచించారు. నియామక పత్రాన్ని శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లుకి అందజేశారు. ఏరియా కార్యదర్శి రాగం రాజేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐలవేణి శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఏరియా ఆర్గనైజింగ్ సెక్రెటరీ జిల్లా తిరుపతి, రాజారామ్ కిరణ్, శ్రీధర్, రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కాళిమాతకు ఘనంగా పూజలు

**మందమర్రి, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కాళినగర్‌లో సోమవారం రాత్రి బెంగాలీ బక్తులు కాళిమాతకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి కాళిమాతను దర్శించుకోవ డానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. సోమవారం రాత్రి 12 గం టల నుంచి మొదలైన పూజలు మంగళవారం ఉదయం 8 గంటల వరకు కొనసాగాయి. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బోడ ధర్మేందర్ మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడానికి దూర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా కాళిమాత హారతి, మహిళలు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రీ నారాణిదాస్, కాశీనాధ చటర్జీ, హర్దన్‌కర్, దేవ్‌చటర్జీ, రబీంద్రమండల్, ధనంజయ మండల్, సుజన్‌దాస్, అమిత్‌కార్, సంతోష్ మాలో పాల్గొన్నారు.





## రాష్టానికి పెట్టుబడులే లక్ష్యం

### పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ

**మందమర్రి, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

ఎంపీ గడ్డం వంశీకృష్ణ దుబాయ్ ప్రముఖ పెట్టుబడిదారులతో సమావేశమయ్యారు. మంచిర్యాల్, పెద్దపెల్లి జిల్లాల్లో మౌలిక వసుతులు మెరుగ్గా ఉన్నాయని, బొగ్గు, విద్యుత్, రైల్వే, రోడ్లు వంటి వనరులతో పెట్టుబడులకు ఈ ప్రాంతాలు అనుకూలంగా ఉన్నాయని ఎంపీ వివరించారు. దీంతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులే లక్ష్యంగా దుబాయ్‌లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అక్కడి ప్రతినిధులతో మంగళవారం సమావేశం అయ్యారు. రాష్ట్రంలోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలో పారిశ్రామిక పెట్టుబడుల కోసం అత్యంత అనుకూలమని ప్రాంతాలు అని ప్రతినిధులకు వివరించానని తెలిపారు. బొగ్గు, విద్యుత్, రైల్వే, రోడ్ల మౌలిక సదుపాయాలు ఉన్నాయని చెప్పానని తెలిపారు. ఈ ప్రాం తాల్లో పెట్టుబడులు పెడితే బాగా ఉంటుందని చెప్పానని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్, హెల్త్ సెక్టార్ తదితరవాటిలో పెట్టుబడుల కోసం ప్రతినిధుల తో వివరించానని తెలిపినట్లు ఎంపీ పేర్కొన్నారు.



# వైద్య సేవల మెరుగు ఉత్తదే

- రిమ్స్‌లో రోగులకు అందని సరైన వైద్య..
- పట్టించుకోని రిమ్స్ వైద్యులు.. ఆస్పత్రి సిబ్బంది
- 14 రోజులు ఆస్పత్రిలో ఉన్నా అందని వైద్యం..
- చేసేది ఏమీ లేక తిరిగి ఇంటికి వెళ్లిన రోగి
- రిమ్స్ డైరెక్టర్‌కు చెప్పిన పట్టికోలేదని ఆవేదన
- రిమ్స్ పని పనితీరుపై యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు రూపేష్ రెడ్డి ఆగ్రహం..

**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
రిమ్స్ డైరెక్టర్ నిర్లక్ష్యంతో ఆదిలాబాద్ ప్రధాన రిమ్స్ ఆసుపత్రిలో కొందరు నిరుపేద ప్రాణాలు గాలిలో కలిసిపోయే పరిస్థితి ఏర్పడిందని ఆదిలాబాద్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి ఆరోపించారు. ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని సదల్ పూర్ గ్రామానికి చెందిన టేకం పోతుబాయి అనే మహిళ అనారోగ్యంతో ఈనెల 6న చికిత్స కోసం రిమ్స్ ఆసుపత్రిలో చేరింది. అయితే ఆమెకు శరీరంలో ఏ సమస్య ఉందో వైద్యులకైనా తెలియాలంటే కాంటస్ట్ ఇంజక్షన్ ఇచ్చి,ఎమ్మారై తీయాలని వైద్యులు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ప్రస్తుతం కాంటస్ట్ ఇంజక్షన్ రిమ్స్ ఆస్పత్రిలో లేదని, కుటుంబ సభ్యులకు వైద్యులు తెలియజేశారు. ఈ విషయాన్ని ముందుగా కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్న యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి సదరు ఇంజక్షన్ కోసం నేరుగా రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్‌ను సంప్రదించానని తెలిపారు.వారం రోజుల నుంచి ఇంజక్షన్ లేక రోగులు ఇబ్బందులు పడుతున్నా అందుబాటులో లేకపోవడంతో రిమ్స్ డైరెక్టర్ ఈ విషయంపై రేపు లేదా మాపు..లేదా మరో రెండు రోజుల్లో హైదరాబాద్ నుంచి వస్తుందని తెప్పిస్తున్నామని అంటున్నారే తప్ప ఇంత వరకు ఆ ఇంజక్షన్ మాత్రం రిమ్స్‌కు రావడం లేదని తెలిపారు.

**తిరిగి ఇంటికి వెళ్లిన రోగి, బంధువులు..**

దీంతో చేసేదేమి లేక రోగి బంధువులు కుటుంబ సభ్యులు 14 రోజులుగా రిమ్స్‌లో ఉండి..ఇక్కడ చికిత్స ఏమి అందించడం లేదని తెలుసుకొని ఎట్టకేలకు సోమవారం ఇంటి ముఖం పట్టారు. ఇంత జరిగినా రిమ్స్ డైరెక్టర్ మాత్రం ఫోన్‌లో ఎవరినో సంప్రదించినట్టే సంప్రదిస్తూ.. కాలం వెళ్లదీస్తున్నారు తప్ప కావలసిన మందులు మాత్రం తెప్పించడం లేదంటూ ధ్వజమెత్తారు. రిమ్స్ డైరెక్టర్ నిర్లక్ష్యంతో రిమ్స్‌కు వచ్చే పేద ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతుందని విమర్శలు గుప్పించారు. ఇప్పటికైనా కలెక్టర్ పట్టించుకోని, రోగులకు సరైన వైద్యం అందించడంతో పాటు వారికి కావలసిన మందులను, ఇంజక్షన్లను అందుబాటులో ఉంచాలని కలెక్టర్‌ను కోరారు. సమస్యను పరిష్కరించకుంటే మంత్రుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.



# కనుల పండువగా దండారీ ఉత్సవాలు



**హాజరైన ఎమ్మెల్యే పాయల్**

**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
దీపావళి పండగ సందర్భంగా ఆదివాసీలు జరుపుకునే దండారీ ఉత్సవాలు వందల సంవత్సరాల నుండి వస్తున్న ఆచారం అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీ గూడాల్లో దండారీ ఉత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే మావల మండలం పరిధిలోని కొమరం భీం కాలనీలో సోమవారం జరిగిన దండారీ ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఎమ్మెల్యే ఫోన్ చేయగా, కిషన్ రెడ్డి ఆదివాసీలకు దీపావళి, దండారీ ఉత్సవాల శుభాకాంక్షలు తెలి పారు. అనంతరం ఆదివాసీలతో కలిసి ఎమ్మె ల్యే గుస్సాడీ నృత్యాలు చేస్తూ వారిని ఉత్సాహపరిచారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ తనకు సమయం దొరికినప్పుడల్ల ఆదివాసీల సమస్యల గురించి చర్చించడం జరిగిందని గుర్తు చేశారు. కొము రం భీం కాలనీలో నివాసం ఉంటున్న ఆదివాసీలకు ఇంటి పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తున్నానని, ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని, హైకోర్టులో కేసు కొలిక్కి వచ్చిన వెంటనే పట్టాలి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్, పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## ఐఏసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ జాతీయ కో ఆర్డినేటర్‌గా ఎంపీ వంశీ

**మంచిర్యాల, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ దేశ వ్యాప్తంగా 45 మందితో కూడిన ఎస్సీ డిపార్ట్‌మెంట్ జాతీయ లిస్ట్‌ను విడుదల చేసింది. ఈ జాబితాలో రాష్ట్రానికి చెందిన ఇద్దరికి చోటు కల్పించింది. అందులో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీతో పాటు తుంగతుర్తికి చెందిన ఎస్సీ కార్పోరేషన్ ఛైర్మన్ నగరిగారి ప్రీతమ్‌కు జాతీయ ఎస్సీ కో-ఆర్డీనేటర్‌గా అవకాశం కల్పించింది.

## ఐఎన్టీయూసీ ఏరియా కార్యదర్శిగా సురేష్

**శ్రీరాంపూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
ఐఎన్టీయూసి శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శిగా తోకల సురేష్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఐఎన్టీయూసి సెక్రెటరీ జనరల్, రాష్ట్ర మినిమం వేజ్ బోర్డు ఛైర్మన్ జనక్ ప్రసాద్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. యూ నియన్ బలిపేటంతో పాటు బదిలీ వర్కర్స్, జనరల్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.



## గ్రామాల అభివృద్ధికి కృషి

**చింతలమానేపల్లి, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మండలంలోని డబ్బా గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం 83 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తర తెలంగాణకు ప్రత్యేకించి సిర్పూర్ నియోజక వర్గానికి కేసీఆర్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని చెప్పారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును పక్కన పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని అన్నారు. మరుగున పడిపోయిన తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును మళ్లీ తాను అసెంబ్లీలో పలు సందర్భాల్లో లేవనెత్తి తెర మీదకు తెచ్చానని అన్నారు. మహారాష్ట్రతో ఒప్పందం చేసుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్ధమయ్యారని తెలిపారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు విషయంలోనే కాకుండా జాతీయ రహదారి నిర్మాణం విషయంలో కూడా తాను చొరవ తీసుకున్నానని తెలిపారు.



స్థానిక సంస్థల ఎన్నికలు జరగక పోవడంతో ఆరు వేల కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులు ఆగిపోయాయని అన్నారు. అనంతరం కర్జవెల్లి నుంచి గూడెం వరకు రోడ్డుకు మరమ్మతులు చేపడుతుండగా ఆయన పనులను పరిశీలించారు. రన్‌వెల్లి, గంగాపూర్ గ్రామాల్లో పంచాయతీ కార్యాలయ భవనాల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఏడీఏ మ నోహర్, వ్యవసాయాధికారి కార్తీష, హౌసింగ్ ఏఈ సాహిల్, కార్యదర్శులు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు మల్లయ్య రాము పాల్గొన్నారు.

## పివిటిజి ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**నేరడిగొండ, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
నేరడిగొండ మండలంలోని చించొలి గ్రామంలో మంజూరు అయిన 48 పివిటిజి ఇండ్ల మంజూరు పత్రాలను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ లబ్ధిదారులకు అందజేశారు. మంగళవారం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఆదివాసీ బిడ్డలందరికీ ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, జంగు, రాథోడ్ సురేందర్, అనిల్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సుజీల్, కేమ శ్రీకాంత్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే హరీష్ బాబు

**కాగజ్‌నగర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణంలోని మార్కెట్ ఏరియాలో దీపావళి పండుగ సందర్భంగా మంగళవారం నిర్వహించిన లక్ష్మీ పూజలో సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు పాల్గొని వ్యాపారస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీదేవి కృప వలన నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు. ఈ దీపావళి పండగ అందరి కుటుంబాల్లోనూ సుఖసంతోషాలు, ఆనందాలతో లక్ష్మి కటక్షం కలగాలని ఆయన అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీశైలం ఉన్నారు.





## మాకు ఎలాంటి గొడవలు లేవు..

పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ డ్రామా "They Call Him OG"థియేటర్లలో మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ సినిమా అక్టోబర్ 23, 2025 నుండి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్‌కు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ సుజీత్ మళ్లీ వార్తల్లోకి వచ్చారు. అయితే ఈసారి సినిమా గురించి కాదు, సినిమా వెనుక జరిగిన కొన్ని రూమర్లపై స్పందించినందుకు హైలైట్ అయ్యారు. గత కొన్ని రోజులుగా, OG సినిమాకు సంబంధించిన బడ్జెట్ విషయంలో సుజీత్ నిర్మాత డీవీవీ దానయ్య మధ్య కలహాలు జరిగాయనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అంతేకాదు, దర్శకుడు సొంత డబ్బు పెట్టేశారంటూ, తద్వారా వారు కలిసి చేయబోయే తదుపరి ప్రాజెక్ట్ రద్దయిందన్న ప్రచారం జరిగింది.ఈ నేపథ్యంలో సుజీత్ తన సోషల్ మీడియా ద్వారా ఒక ఎమోషనల్ నోట్‌తో స్పందించారు. "ఈ ప్రాజెక్ట్ సాఫీగా సాగడం ఎవరికీ ఈజీ కాలేదు. కానీ అందరం ఒకే లక్ష్యంతో OG ని గొప్పగా తీర్చిదిద్దాం" అని పేర్కొన్నారు. నిర్మాత దానయ్యకు తన టీంకు మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. OG సినిమా కోసం అందరూ ఎంత శ్రమించారో గుర్తుచేశారు. సినిమా నిర్మాణం అంటే సులువు కాదని, దయచేసి ఆ ప్రక్రియను గౌరవించండి అని ఆయన అన్నాడు. ఇలా చెప్పడంతో, సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న గాసిప్స్‌కి సుజీత్ చెక్ పెట్టారు. ఇదిలా ఉండగా, పవన్ అభిమానులు OG సినిమా ఓటీటీలో చూసేందుకు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాలో ప్రియాంకా మోహన్ హీరోయిన్‌గా నటించగా, తమన్ సంగీతం అందించారు.ఓవర్‌ఆల్‌గా, OG ఓటీటీలోకి రావడాన్ని పురస్కరించుకుని వస్తున్న రూమర్స్‌కు సుజీత్ తగిన సమాధానం ఇచ్చారు. సినిమా థియేటర్లలో బాగా ఆడింది, ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో కూడా అదే స్థాయిలో స్పందన వస్తుందా చూడాలి!

## సన్యాసం తీసుకుంటా..




సీనియర్ నటి రేణు దేశాయ్ ఇటీవలే పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో భవిష్యత్తులో సన్యాసం తీసుకునే అవకాశం ఉంది అంటూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారాయి. ఒకప్పుడు ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ గా రాణించిన నటి రేణు దేశాయ్.. ఆ తర్వాత కొంతకాలం పాటు సినిమాలకు పూర్తిగా బ్రేక్ ఇచ్చారు. మళ్ళీ రీసెంట్ గా 2023 లో 'టైగర్ నాగేశ్వరావు' సినిమాతో కమ్ బ్యాక్ ఇచ్చారు. అప్పటి నుంచి టీవీ షోలలో, సినిమా ఈవెంట్లలో, సోషల్ మీడియాలో ఫుల్ యాక్టీవ్ గా కనిపిస్తున్నారు. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. తన సినీ కెరీర్, వ్యక్తిగత జీవితానికి సంబంధించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. రేణు దేశాయ్ తన కెరీర్ గురించి మాట్లాడుతూ.. తనకు ఇప్పుడు మంచి పాత్రలు వస్తున్నాయని తెలిపారు. ఎక్కువగా మహిళా ప్రాధాన్యం ఉన్న పాత్రలు వస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం ఒక సినిమాలో అత్తగారి పాత్ర ఒకే చేసినట్లు.. త్వరలోనే ఆ సినిమా ప్రారంభం కానుందని తెలిపారు. అత్తాకోడళ్ల నేపథ్యంలో ఒక కామెడీ చిత్రంగా ఇది రాబోతుందని వెల్లడించారు. ఈ క్రమంలోనే రేణు దేశాయ్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు విషయాలను కూడా పంచుకున్నారు. "తనకు ఆధ్యాత్మిక మార్గం అంటే చాలా ఇష్టమని.. భవిష్యత్తులో సన్యాసం తీసుకునే అవకాశం ఉంటుందని" అన్నారు. రేను దేశాయ్ చేసిన ఈ కామెంట్స్ కాస్త ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. అలాగే రేణు దేశాయ్ 'టైగర్ నాగేశ్వరావు' సినిమాలో తాను చేసిన సంఘ సంస్కర్త హేమలతా లవణం పాత్రపై తీవ్ర విమర్శలు ఎదుర్కోవడం గురించి మాట్లాడారు. ఆ రోజు నా గురించి తప్పుగా మాట్లాడిన వారు.. ఆ తర్వాత వచ్చి నాకు క్షమాపణలు చెప్పారు. నాకు నటన అంటే చాలా ఇష్టం 15ఏళ్ళ వయసులోనే ఇండస్ట్రీకి వచ్చాను. చూడడానికి నేను డబ్బుకు ప్రాధాన్యత ఇచ్చే మనిషిలా కనిపిస్తాను.. కానీ నేను డబ్బుకు ప్రాధాన్యత ఇవ్వను! అలాంటి వ్యక్తిని అయితే అప్పటి నుంచి ఇప్పటివరకు సినిమాలు చేస్తూనే ఉండేదాన్ని. ఇప్పటికీ చాలా మంచి పేరు కూడా వచ్చేది అని అన్నారు రేణు దేశాయ్.



## హెబ్బా ఫోజులకు మతిపోతోంది

నటి హెబ్బా పటేల్ నెట్టింట గ్లామరస్ ఫొటో షూట్ షేర్ చేసింది. ఆ మధ్య కాస్త బొద్దుగా కనిపించిన ఈ బ్యూటీ.. మళ్ళీ తన నాజూకు నడుమందాలతో కుర్రకారును ఫిదా చేస్తోంది. ఈ పిక్స్‌పై మీరు కూడా ఓ లుక్కేయండి. ఈ మధ్య సినిమాల్లో పెద్దగా కనిపించకపోయినా..సోషల్ మీడియాలో ఫుల్ యాక్టీవ్ గా కనిపిస్తోంది ఈ ముద్దుగుమ్మ. తరచూ నెట్టింట గ్లామరస్ ఫొటో షూట్లు షేర్ చేస్తూ కుర్రకారు చూపు తిప్పేస్తుంది. తాజాగా ట్రెండీ లెహంగాలో హెబ్బా ఫోజులు నెట్టింట ఫుల్ వైరల్ అవుతున్నాయి. లెహంగాలో నాజూకు నడుమందాలను ప్రదర్శిస్తూ రెచ్చిపోయింది బ్యూటీ. ఈ పిక్స్ చూసిన వారంతా వావ్ . స్టన్నింగ్, సూపర్ అంటూ నెట్టింట కామెంట్లు, లైకుల వర్షం కురిపిస్తున్నారు. హెబ్బా గ్లామరస్ ఫోజులకు ఫిదా అవుతున్నారు. హెబ్బా తెలుగులో తెలుగులో 'నేను నాన్న నా బాయ్ ఫ్రెండ్స్'సినిమాతో యూత్ లో ఫుల్ క్రేజ్ దక్కించుకుంది. రీసెంట్ గా 'ఓదెల 2' సినిమాతో మరోసారి ప్రేక్షకులను మెప్పించిన బ్యూటీ కుమారి 21f సినిమాకు బెస్ట్ డెబ్యూ యాక్ట్రెస్ గా ఫిల్మ్ ఫెయిర్ అవార్డు అందుకుంది.



## రాజ్ నిడిమోరుతో సమంత దీపావళి సంబరాలు..

నటి సమంత, బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొంతకాలంగా సినీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరుస్తూ తాజాగా సమంత, రాజ్ నిడిమోరుతో కలిసి దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. రాజ్ నిడిమోరు కుటుంబ సభ్యులతో కలిసి సమంత దిగిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తన దీపావళి వేడుకల ఫొటోలను సమంత తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. బాణసంచా కాల్చుతూ, దీపాలు వెలిగిస్తూ సందడి చేసిన ఆ ఫొటోలలో ఒకదానిలో దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి ఆమె కనిపించారు. ఆకుపచ్చని సంప్రదాయ దుస్తుల్లో సమంత, నీలం రంగు కుర్తాలో రాజ్ చాలా ఉల్లాసంగా, నవ్వుతూ కనిపించారు. ఈ ఫొటోలను షేర్ చేస్తూ సామ్ "కృతజ్ఞతతో నిండిపోయింది" ("Filled with gratitude") అనే క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం అందుకు సంబంధించి ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇదిలా ఉంటే 'ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2', రాబోయే 'సిటడెల్: హనీ బన్నీ' వంటి ప్రాజెక్టులకు సమంత, రాజ్‌డీకే కలిసి పనిచేశారు. అప్పటి నుంచి రాజ్, సమంత మధ్య స్నేహం మరింత బలపడింది. పండుగ వేడుకల్లో ఇద్దరూ కలిసి కనిపించడం, గతంలో 'శుభం' సినిమా ప్రమోషన్స్‌లో రాజ్ భుజంపై సమంత తల ఆనించి దిగిన ఫొటోలు వైరల్ అవ్వడం, తిరుపతి ఆలయాన్ని కూడా కలిసి సందర్శించడం వంటి సంఘటనలు ఈ డేటింగ్ వార్తలకు మరింత ప్రాధాన్యం ఇచ్చాయి. అయితే ఈ డేటింగ్ వార్తలపై సమంత కానీ, రాజ్ నిడిమోరు కానీ ఇప్పటి వరకు అధికారికంగా స్పందించలేదు. ఒకానొక సందర్భంలో సమంత మేనేజర్ మాత్రం ఇవి కేవలం పుకార్లేనని స్పష్టం చేశారు. అయినప్పటికీ, దీపావళి సంబరాల ఫొటోలు మళ్ళీ అభిమానుల మధ్య చర్చకు దారితీశాయి. రాజ్ నిడిమోరు గతంలో శ్యామలీ దేతో వివాహం చేసుకున్నారు. 2022లో వారు విడాకులు తీసుకున్నట్లు వార్తలు వచ్చినప్పటికీ, రాజ్ రెండో పెళ్లికి చట్టపరమైన అడ్డంకులు ఉన్నాయనే ఊహాగానాలు కూడా ఉన్నాయి. ఈ తరుణంలో ఈ ఫొటోలు ఈ జంట మధ్య వ్యక్తిగత బంధంపై మరింత సందేహాలను, చర్చను పెంచాయి. సినిమాల విషయానికొస్తే, సమంత ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' ప్రాజెక్టులో నటిస్తున్నారు.





# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి





- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం ■ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- నివాళులర్పించిన అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీసులు
- ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన స్మృతి పరేడ్
- ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు. ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, అనిల్ జాదవ్, అడ్డి బోజారెడ్డి తదితరులు

**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) సందర్భంగా మంగళవారం ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ప్రాంగణంలోని అమరవీరుల స్తూపం వద్ద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణలో, దేశ సరిహద్దుల రక్షణలో విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ, ప్రజాప్రతినిధులు ఘన నివాళులు అర్పించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. ప్రభాకర్ రావు విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఇతర అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలతో నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అమరవీరుల ముఖ చిత్రాలతో ఏర్పాటు చేసిన ఈ స్తూపం ప్రత్యేక గుర్తింపు పొందింది. కార్యక్రమం ప్రారంభంలో ఉన్నతాధికారులు స్తూపం వద్ద జ్యోతి వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సాయుధ పోలీసులు శస్త్రసల్యూట్‌తో అమరవీరులకు గౌరవ వందనం సమర్పించారు. శోక శస్త్ర ద్వారా సలామి ఇచ్చి, రెండు నిమిషాల మౌనం పాటించి అమరవీరుల ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థించారు.

**పోలీసుల సేవలు నిస్వార్థమైనవి...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తమ కుటుంబాలను పక్కన పెట్టి ప్రజల రక్షణ కోసం ప్రాణాలు అర్పించడం పోలీసులు మాత్రమే చేయగలరని తెలిపారు. వారి సేవలు నిస్వార్థమైనవి, త్యాగపూరితమైనవని అన్నారు. ప్రతి ఒక్కరు పోలీసు వ్యవస్థకు సహకరించి నేర నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. అమరవీరుల కుటుంబాలను సమాజంలో గౌరవప్రద స్థానాలకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, జిల్లా యంత్రాంగం తరఫున ఎలాంటి సహాయ సహకారాలైనా అందిస్తామని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, 1959 అక్టోబర్ 21న లడక్ సమీపంలోని హాట్ స్ప్రింగ్ ప్రాంతంలో చైనీయుల దాడిలో పదిమంది సీఆర్పీఎఫ్ జవాన్లు వీరమరణం పొందారని, ఆ సంఘటనను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా అక్టోబర్ 21న అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన 191 మంది పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించామని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో గతంలో నక్సలైట్ వ్యతిరేక పోరాటంలో 50 మంది పోలీసు సిబ్బంది త్యాగాలు చేశారని, వారి స్ఫూర్తితో జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజల భద్రత కోసం ముందుకు సాగుతోందని అన్నారు. అమరవీరుల కుటుంబాలకు ఎలాంటి అవసరాలైనా పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, వారి త్యాగం దేశానికి శాశ్వత గౌరవం తీసుకొచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) బి. సురేందర్ రావు, డీఎస్పీలు ఎల్. జీవన్ రెడ్డి, పోతారం శ్రీనివాస్, హసీబుల్లా, కమతం ఇంద్రవర్ధన్, డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, ఆర్టీసీ ఆర్ఎం, రెండవ బెటాలియన్ అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.























# గిరిజన సంస్కృతిని కాపాడుకోవాలి









## పిల్లలకు ఆచార వ్యవహారాలు నేర్పించాలి - ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సిరికొండ, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

సిరికొండ మండలం రాయగూడలో మంగళవారం రాత్రి రామ, సామ్రాట్ అశోక చారిటేబుల్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుస్సాడి-దండారి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఏ పీ ఓ ఖుష్బూ గుప్తా, ఎస్సీ కమిషన్ సభ్యులు నీల బాయి పాల్గొని గిరిజన కళాకారులతో కలిసి నృత్య ప్రదర్శనలలో పాల్గొన్నారు. ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక గిరిజన కళాకారులు సాంప్రదాయ వేషధారణలో పాల్గొని తమ కళారూపాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజనుల సాంప్రదాయాలు, సంస్కృతి తెలంగాణకు ప్రత్యేక గౌరవం తెచ్చిపెడుతున్నాయని అన్నారు. ఇలాంటి ఉత్సవాలు కొత్త తరం యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. గిరిజన కళల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గిరిజనులు ప్రదర్శించే గుస్సాడి దండారి నృత్యాలు వారి ఆత్మీయత కు ప్రతీకలని అన్నారు. అనంతరం అధికారులను ట్రస్టు సభ్యులు, మహిళలు శాలువాలతో సన్మానించారు. అంతకుముందు గ్రామంలోని కొమురం భీం విగ్రహానికి కలెక్టర్, ఎస్పీ, పిఓ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు అశోక్, గిరిజన నాయకులు, విద్యార్థులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

















## ఘనంగా దివ్వెల పండుగ

**ఆసిఫాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)** జిల్లా వ్యాప్తంగా సోమవారం దీపావళి సందడి నెలకొంది. జిల్లా ప్రజలు ఘనంగా వేడుకలు చేసుకున్నారు. పండుగ సందర్భంగా ఇళ్లు, దుకాణాలను దీపాలతో అలంకరించారు. భక్తిశ్రద్ధలతో లక్ష్మీదేవీ పూజలు నిర్వహించారు. చిన్నాపెద్దా అంతా కలిసి బాణాసంచా కాల్చుతూ ఉల్లాసంగా పాల్గొన్నారు. జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పట్టణాలతో పాటు రెబ్బెన, వాంకిడి, కెరమెరి, జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్, తిర్యాణి, సిర్పూర్(టి), కౌటాల, చింతలమానెపల్లి, బెజ్జూరు, పెంచికలపేట, దహెగాం మండలాల్లో దీపావళి పండగను ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలో వ్యాపార, వాణిజ్య సముదాయాలు విద్యుత్ దీపాలతో అలంకరించారు. పండుగను పురస్కరించుకొని మహిళలు తమ తమ ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు వేశారు. బాణాసంచా విక్రయ కేంద్రాలు కిక్కిరిసిపోయాయి. వివిధ రకాల టపాసులు కొనుగోలు చేసేందుకు చిన్న పెద్ద తేడా లేకుండా దుకాణాల వద్దకు చేరుకోవడంతో సందడి నెలకొంది. సాయంత్రం నుంచి రాత్రి వరకు బాణసంచా పెల్చడంతో బాంబుల మోతతో జిల్లా కేంద్రం మారు మోగింది ఎమ్మెల్యే కోవ లక్ష్మి నివాసంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు కాల్చుతూ వేడుకల్లో పాల్గొన్నారు.

**కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలో ఉదయం నుంచి భక్తులు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఇళ్లు, వ్యాపార సముదాయాల్లో లక్ష్మీ పూజలు నిర్వహించారు. అనంతర పెద్ద ఎత్తున బాణాసంచాను కాల్చి పండుగ శుభాకాంక్షలు ఒకరినొకరు తెలుపుకున్నారు. స్థానిక పొట్టి శ్రీరాములు చౌరస్తాలో నరకసుర వధ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా త్రిదండి చినజీయర్‌స్వామి, ఎమ్మెల్యే హరీష్‌బాబు మాట్లాడుతూ మనలోని చెడు మీద విజయం రోజే దీపావళి పండుగ అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరిష్, వ్యాపారస్తులు గణపురం ప్రకాష్, కమల్ కిషోర్ బంగ్, జగదీష్ అసావా, హనుమాన్ అసావా, బంకట్ అసావా, జి.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. పట్టణ సీఐ ప్రేం కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**సిర్పూర్(టి) :** సిర్పూర్(టి) మండల వ్యాప్తంగా వ్యాపార సంస్థల్లో, ఇళ్లలో లక్ష్మీదేవికి పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నలు పెద్దలు తేడా లేకుండా ఆనందోత్సవాల మధ్య బాణాసంచా కాల్చారు. పండుగను పురస్కరించుకుని మండల కేంద్రానికి చెందిన హెచ్‌పీ గ్యాస్ డీలర్ ఖుర్షిద్ హుస్సేన్ వినియోగదారులకు స్వీట్లు పంపిణీ శుభాకాంక్షలు తెలిపారు.

**రెబ్బెన :** మండలంలోని ఆలయాల్లో దీపావళి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం బాణాసంచా పేల్చి ఉత్సాహం పాల్గొన్నారు. రెబ్బెన ఎస్సై వెంకటకృష్ణ ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు.

**బెజ్జూరు :** మండల వ్యాప్తంగా ప్రజలు దీపావళి వేడుకలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగ చిన్న పెద్ద తేడా లేకుండా గ్రామాల్లో ఉత్సహంగా టపాసులు కాల్చారు.

**దహెగాం :** మండల వ్యాప్తంగా సోమవారం దీపావళి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

**వాంకిడి :** వాంకిడి మండలంలో సోమవారం దీపావళి పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్సై మహేందర్ బందో బస్తు ఏర్పాటు చేశారు.

**సిర్పూర్(యు) :** మండలంలో సోమవారం దీపావళి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం ఆదివాసీలు సంప్రదాయం ప్రకారం గోమాతలకు పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి









- ఆసిఫాబాద్ కుమ్రంభీం కలెక్టర్ వెంకటేష్ దోత్రే
- ఎందరో పోలీసు అమరవీరుల త్యాగాల ఫలితమే నేటి శాంతియుత వాతావరణం
- పోలీస్ అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడుగా నిలుస్తుంది
- జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు
- ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం

**మంచిర్యాల, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)** విధి నిర్వహణలో పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఇతర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి హాజరై అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం 2 నిమిషాలు మౌనంపాటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణత్యాగాలకు వెనుకాడకుండా సేవలు అందించే పోలీసులు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజల రక్షణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు ఆచరించిన మార్గం స్ఫూర్తితో ప్రజల శ్రేయస్సుకు కృషి చేయాలని, చిత్తశుద్ధి, నీతి, నిజాయితీతో పని చేయాలని, పోలీసు అమరుల త్యాగాలు మరువలేమని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. పోలీసు అమరుల కుటుంబాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, వారికి ఎలాంటి సమస్య రాకుండా అండగా ఉండాలని తెలిపారు. అసువులు బాసిన అమర వీరుల ఆత్మకు శాంతి చేకూరాలని, ప్రజారక్షణలో ప్రాణత్యాగం చేశారని, పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీ యమనిఅన్నారు. 1959 అక్టోబరు 21న భారత్–చైనా సరిహద్దున సియాచిన్ ప్రాంతంలోని భూ భాగాన్ని ఆక్రమించేందుకు చైనా రక్షణ బలగాలు యత్నించగా డి.ఎస్.పి. కర మ్సింగ్ ఆధ్వర్యంలో 10 మంది సి.ఆర్.పి.ఎఫ్. జవాన్లు విధులు నిర్వర్తిస్తున్నారని, అక్సాయ్ చిన్ ప్రాంతంలోని హాట్ స్ప్రింగ్ వద్ద జరిగిన పోరాటంలో జవాన్లు అమరులయ్యారని అన్నా రు. దేశ రక్షణ కోసం చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి, దేశం కోసం ప్రాణాలు వదిలిన అమర జవాన్ల స్మారకార్థం ప్రతి సంవత్సరం అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నామని, వీరుల రక్తం పారిన ప్రదేశాన్ని పవిత్ర స్థలంగా భావించి అన్ని రాష్ట్రాల పోలీసులు సందర్శించి నివాళులర్పిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో, ప్రజల మాన, ప్రాణ రక్షణలో పోలీసు పాత్ర కీలకమైనదని, సంఘవిద్రోహక శక్తులకు వ్యతిరేకంగా పోరాడి తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడే పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. అనంతరం పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డి సి పి (అడ్మిన్) శ్రీనివాస్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, సిపిఓ, స్పెషల్ పార్టీ, ఏ.ఆర్. సిబ్బంది పాల్గొన్నారు.

## యువకులకు వాలీబాల్ కిట్లను అందజేసిన ఎస్సై



### పెద్ద పేటలో బియ్యం అందజేత

**భీమిని, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా భీమిని మండలంలోని పెద్ద పేట గ్రామానికి చెందిన నిరుపేద మహిళ ఫాతిమాబీకి మంగళవారం 15 కేజీల బియ్యం, వంట సామాగ్రిని ఎస్ఐ విజయ్ కుమార్ అందించాడు. రాజారం గ్రామానికి చెందిన యువకులు ఆటలు కనబరుస్తున్న ఆసక్తిని గమనించిన ఎస్సై పిల్లలకు వాలీబాల్ కిట్లను అందించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ. యువకులు చదువుతో పాటు ఆటలో శ్రద్ధ కనబరిచి మంచి నడవడికతో మెదులుతూ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించి వాటిలోకి వెళ్లకుండా సన్మార్గంలో నడుచుకోవాలని సూచించారు. ఆటల వల్ల శరీరధారోగ్యం పెరగడంతో పాటు మానసికంగా ఎంతో పరిణితి సాధించడం కోసం ఆటలు ఉపయోగపడతాయని ఎస్ఐ అన్నారు. గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగిన నిర్భయంగా పోలీసులకు సమాచారం అందించి సహకారం అందించాలని ఎస్ఐ అన్నారు. ఎస్ఐ వెంట సిబ్బంది వినోద్ కుమార్ తదితరులున్నారు.



## తెలంగాణ స్టేట్ అడ్వకేట్ ఫోరం ఉపాధ్యక్షుడిగా సురేష్ నియామకం

**ఖానాపూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)** అడ్వకేట్ ఫోరం ఉపాధ్యక్షుడిగా సురేష్ తెలంగాణ స్టేట్ అడ్వకేట్ ఫోరం ఉపాధ్యక్షులుగా ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మంత్రి రాజు సురేష్ ఎంపికయ్యారు. దీంతో ఖానాపూర్ కోర్టుకు చెందిన పలువురు న్యాయవాదులు మంగళవారం ఆయనను కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు షబ్బీర్ పాషా, షేక్ ఖాదిర్, అశోక్ తదితరులు ఉన్నారు.

## దీప కాంతులు.. పటాకుల మోతలు

**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)** చీకటిని పారద్రోలి వెలుగులు నింపే దీపావళి పండుగ వేడుక ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చిన్న పెద్దా అని తేడా లేకుండా అందరూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. దీప కాంతులు టపాసుల మోతతో పండగ వేడుక సంబరాలుఅంబరాన్ని తాకాయి. పండగ సందర్భంగా ఇళ్లల్లో, వ్యాపార వాణిజ్య సంస్థల్లో లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదిలాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన దీపావళి వేడుకల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ కుటుంబ సభ్యులతో కలిసి లక్ష్మీ దేవికి పూజలు చేశారు. అనంతరం దీపావళి వేడుకల్లో టపాసులు కాలుస్తూ ఆనం దోత్సవాల మధ్య పాల్గొన్నారు. అదేవిధంగా దీపావళి పండుగ సందర్భంగా నేరడిగొండ మండలంలోని బందంరేగడి గ్రామంలో నిర్వహించిన దండారి ఉత్సవాలకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని గుస్సాడీలు, మహిళలు మంగళహారతులతో, సాంప్రదాయపు నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దండారి నృత్యాలు చేస్తూ ఆదివాసీలను ఉత్సాహపరిచారు. అటు దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా తన స్వగృహంలో ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా పట్టణంలోని పలు వ్యాపార, వాణిజ్య సంస్థలలో నిర్వహించిన లక్ష్మీ పూజ కార్యక్రమాల్లో సోమవారం ఆయ న పాల్గొన్నారు. దీపావళి పండుగ వేడుకలు జిల్లా వ్యాప్తం గా ప్రజలు ఘనంగా నిర్వహించారు. సోమవారం భోగి పండుగ వేడుకల్లో భాగంగా ఉదయం తోబుట్టువులతో మంగళ హారతులు తీసుకొని కర్రలతో తయారుచేసిన కోల తిప్పుకున్నారు. సాయంత్రం వ్యాపారస్తులు లక్ష్మీ పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల వస్తువులు కొనడానికి వివిధ మండలాల నుండి జిల్లా కేంద్రానికి వస్తున్న ప్రజలతో జిల్లా కేంద్రం కిక్కిరిసిపోయింది. మంగళవారం కేదారేశ్వర వ్రతాలు నిర్వహించుకున్నారు. నిర్మల్ జిల్లాలో దీపావళి పండుగను ప్రజ లు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వారి వారి ఇండ్లలో లక్ష్మీ పూజ నిర్వహించిన ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద ఎత్తున పటాకులు కాల్చి దీపావళి వేడుకలను నిర్వహించారు ఏడాదంతా వెలుగుల జీవితం కావాలని ప్రజలు అకాంక్షించారు.

## ఉట్నూరులో పోలీసు అమరులకు నివాళులు



**ఉట్నూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)** ఉట్నూర్ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని అంబేద్కర్ చౌక్‌లోని అమరులకు పోలీసులు ఘనంగా నివాళులర్పించారు. దేశ శాంతిభద్రతల కోసం ప్రాణత్యాగాలు చేసిన పోలీసు యోధుల సేవలు ఎప్పటికీ మరువలేమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది, విద్యార్థులు 2 నిమిషాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు.

# 24న దేశ వ్యాప్తంగా బంద్ చేయండి

## కేంద్ర, రాష్ట్ర మావోయిస్టు సభ్యులను ప్రభుత్వం హత్య చేయ డాన్ని నిరసిస్తూ 28 నుండి నిరసన వారాన్ని పాటించండి

### కేంద్ర మావోయిస్టు పార్టీ అభయ్ పిలుపు



ప్రభాత సమాచారం, సెంట్రల్ డెస్క్ : కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ యుద్ధాన్ని సాగిస్తూ  పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులను, పార్టీ కార్యకర్తలను హత్యచేయడానికి వ్యతిరేకంగా అక్టోబర్ 18 నుండి 23 వరకు నిరసన వారాన్ని పాటించాలని, అలాగే అక్టోబర్ 24న దేశవ్యాప్తంగా బంద్ ను విజయవంతం చేయాలని కేంద్ర మావోయిస్టు పార్టీ ప్రతినిధి అబయ్ ఒక ప్రకటన లో తెలిపారు. నారాయణ్ పూర్ జిల్లాలోని మాడ్, బీజాపుర్ జిల్లాలోని నేషనల్ పార్క్, కర్రెగుట్ట ప్రాంతాల్లో, సుక్మా జిల్లాలో, పశ్చిమ సింగ్ భుమ్ జిల్లాలో, ఒడిశాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 5  నెలల పాటు కొనసాగించనున్న కగార్ యుద్ధ నిలిపివేతను డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్త ప్రజా ఉద్యమాన్ని నిర్మించా లన్నారు.  కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గరియబంద్ జిల్లాలోని బాలుడిగ్గీ పరిసర అటవీ ప్రాంతంలో సెప్టెంబర్ 11 నాడు. చుట్టివేత (ఎన్ సర్కిల్ మెంట్) దాడిని నిర్వహించి తమ పార్టీ కేంద్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ మనోజ్ (మోదెం బాలక్రిష్ణ)ను, ఒడిశా రాష్ట్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ విజయ్ (చంద్రహాస్)ను వారిద్దరితో పాటు 10 మంది మా పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. సభ్యులను హత్య చేసాయని పేర్కొన్నారు. సెప్టెంబర్ 11 - 20 మధ్య కేంద్ర, చత్తీస్ గఢ్ రాష్ట్ర ఇంటలిజెన్స్ ఏజెన్సీలు తమ పార్టీ కేంద్రకమిటీ సభ్యులు కామ్రేడ్స్ కోస (కదారి సత్యనారాయణ రెడ్డి), రాజు (కట్టా రామచంద్రారెడ్డి)లను రాయ్ పుర్, బిలాస్ పుర్ పట్టణాల్లో అరెస్టు చేసి, క్రూరమైన చిత్రహింస చేసి సెప్టెంబర్ 22 నాడు నారాయణ్ పుర్ జిల్లా, మార్ ప్రాంతంలోని నేలంగూర్ వద్ద హత్య చేసాయని పేర్కొన్నారు. కామ్రేడ్స్ కోస, రాజులిద్దరూ ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో ఉద్యమ నిర్మాణం కోసం నిరాయుధంగా పట్టణాల్లో వుండి విప్లవ కృషి చేస్తున్నా రని. వారిని అరెస్టు చేసిన ప్రభుత్వాలు, వారిని కోర్టుకు హాజరుపర్చకుండా హత్యచేసాయన్నారు. సెప్టెంబర్ 12 నాడు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు కామ్రేడ్ విజయ్. ఆర్.కే.వీ. డివిజనల్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ లోకేష్ లను నిరాయుధంగా పట్టుకుని బూటకపు ఎన్ కౌంటర్ లో హత్యచేసాయన్నారు. ఝార□ండ్ రాష్ట్రంలోని ఝార□ండ్ ముక్తి మోర్చ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలిసి హజారిబాద్ జిల్లాలో సెప్టెంబర్ 14 నాడు చుట్టివేత దాడిని నిర్వహించి తమ కేంద్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ అనూజ్ (సహదేవ్ సోరేన్)ను, తూర్పుబిహార్-ఈశాన్య ఝార□ండ్ స్పెషల్ ఏరియా కమిటీ సభ్యుడు కామ్రేడ్ రఘునాథ్ హేంబ్రంను, వీరిద్దరితో పాటు మరో ఇద్దరిని హత్యచేసాయన్నారు. ఈ హత్యలకు వ్యతిరేకంగా అక్టోబర్ 18-23 వరకు దేశవ్యాప్తంగా నిరసనవారాన్ని, 24 నాడు బంద్ ను పాటించాల్సిందిగా దేశ ప్రజలందరికి పిలుపునిస్తున్నామని పేర్కొన్నారు. బీజేపీ కేంద్రప్రభుత్వం 2047 నాటికి దేశాన్ని 'వికసిత్ భారత్'గా (అభివృద్ధి చెందిన దేశంగా) అభివృద్ధి చేసే పేరుతో 'కార్పొరేట్ హిందూ దేశంగా' మార్చే దుష్టపథకాన్ని రూపొందించుకుందని. ఈ దేశద్రోహకర, ప్రజావ్యతిరేక దుష్ప్రపథ కపు అమలుకు ప్రధాన అడ్డంకి తమ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) నాయకత్వంలో సాగుతున్న విప్లవోద్యమమే. కాబట్టి పార్టీని, దేశవ్యాప్త విప్లవోద్యమాన్ని నిర్మూలించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయన్నారు. ఈ యుద్ధంలో గత 22 నెలల్లో దేశవ్యాప్తంగా దాదాపు 700 మంది విప్లవకారులను, పోరాట ప్రజానీకాన్ని హత్యచేసాయని పేర్కొన్నారు, మిగిలిన కేంద్రకమిటీ సభ్యులను, వివిధ రాష్ట్రాల్లోని విప్లవోద్యమానికి నాయకత్వం వహిస్తున్న రాష్ట్రకమిటీ సభ్యులను, పార్టీ, ప్రజావిముక్తి గెరిల్లా సైన్యానికి (పీ.ఎల్.జీ.ఏ.కు) చెందిన యావత్తు. విప్లవకారులను 31 మార్చి, 2026 నాటికి నిర్మూలిస్తామని దేశ ప్రధానమంత్రి, కేంద్ర హోంమంత్రి, విప్లవోద్యమ ప్రభావిత రాష్ట్రాల్లోని బీజేపీ ముఖ్యమంత్రులు, రాష్ట్ర పోలీసుమంత్రులు పదే పదే బహిరంగంగా బెదిరింపు ప్రకటనలు చేస్తున్నారన్నారు. ఇది దేశంలోని దోపిడీ వర్గాలు రాసుకున్న రాజ్యాంగాన్ని సైతం ఉల్లంఘించే, బేఖాతరు చేసే రాజ్యాంగ వ్యతిరేక భాష, అంతేకాకుండా 'భారత్ మంతన్' తదితర పేర్లతో ఢిల్లీలో, తదితరపట్టణాల్లో సదస్సులు నిర్వహిస్తూ, సాయుధ నక్సలైట్ల నిర్మూలన తర్వాత 'అర్బన్ మావోయిస్టుల (పట్టణ ప్రాంతాల్లోని మావోయిస్టుల)ను అంతం చేస్తామని కూడా ప్రకటిస్తున్నారని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేటీకరణను, సైనికీకరణను,  వ్యతిరేకించే వారందరిపై 'అర్మన్ మావోయిస్టు ' ముద్రవేసి ప్రజాపక్ష మేధావులందరినీ అంతం చేసే భయంకరమైన పరమ ఫాసిస్టు వ్యూహాత్మక పథకపు అమలుకు పూనుకున్నాయన్నారు. మరోవైపు 'విపక్ష్ ముక్త్ భారత్' (ప్రతిపక్ష రహిత భారత్) ను ఏర్పాటు చేయడానికి 130వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వర్షకాల సమావేశంలో ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. హర్యాణా రాష్ట్రంలోని  ఫాసిస్టు పోలీసు ఉన్నతాధికారులు తనను దీర్ఘకాలంగా చేస్తున్న వేధింపులను తట్టుకోలేక ఆ రాష్ట్రంలో అదనపు డీజీపీ పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్నాడని. రానున్న రోజుల్లో దళితులపై, అదివాసులపై, వెనకబడిన తరగతులకు, ఆ వర్గాలకు చెందిన ఉద్యోగస్తులపై, ఉన్నతాధికారులపై  మనువాదులు తీవ్రతరం చేయనున్న దాడులకు సంకేతాలు మాత్రమేనన్నారు. మరోవైపు, అమర్ నాథ్ యాత్ర రక్షణ కోసం మోహరించిన సీ.ఆర్.పీ.ఎఫ్.కు చెందిన 80 శాతం బలగాల్ని, ఉత్తర భారతంలో మోహరించిన సీ.ఆర్.పీ.ఎఫ్.కు చెందిన గణనీయమైన బలగాల్ని ఛత్తీస్ గడ్, ఝార□ండ్, ఒడిశా రాష్ట్రాల్లో మోహరించి రానున్న 516 నెలల్లో దండకారణ్యంలోని నారాయణ్ పుర్ జిల్లాలోని మాడ్, బీజాపుర్ జిల్లాలోని నేషనల్ పార్క్, కర్రెగుట్ట ప్రాంతాల్లో, సుక్మా జిల్లాలో, ఝార□ండ్ రాష్ట్రంలోని పశ్చిమ్ సింగ్ భుమ్ జిల్లాలో, ఒడిశాలోని విప్లవోద్యను ప్రభావిత జిల్లాల్లో విప్లవకారులను, పోరాట ప్రజానీకాన్ని భారీ సంఖ్యలో నిర్మూలించే దుష్టపథకపు అమలు ప్రారంభమైందన్నారు. ఈ స్థితిలో కగార్ యుద్ధ నిలిపివేతను డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా విశాల ప్రజా ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని. అలాగే 'వికసిత్ భారత్' నిర్మాణం పేరుతో దేశాన్ని కార్పొరేట్ హిందూ దేశంగా మార్చడానికి ఆర్ఎస్ఎస్-బీజేపీలు వాటి నాయకత్వంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలోని విశాల ప్రజానీకంపై, ప్రతిపక్ష పార్టీలపై, ప్రజాపక్ష మేధావులపై, ప్రజాపక్ష సంఘాలపై, సంస్థలపై సాగిస్తున్న దాడులకు వ్యతిరేకంగా, వాటికి ప్రతిఘటనగా దేశవ్యాప్తంగా విశాల ప్రజా ఉద్యమాన్ని ప్రజా ప్రతిఘటన ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ స్థితిలో, సెప్టెంబర్ నెలలో తమ పార్టీకి చెందిన నలుగురు కేంద్రకమిటీ సభ్యులను, రాష్ట్రకమిటీ సభ్యులను, పార్టీ కార్యకర్తలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హత్యచేయడానికి వ్యతిరేకంగా అక్టోబర్ 18 - 23 వరకు దేశవ్యాప్తంగా నిరససవారాన్ని, అక్టోబర్ 24 నాడు దేశవ్యాప్త బంద్ ను పాటించాల్సిందిగా యావత్తు దేశ ప్రజలకు పిలుపునిస్తున్నామన్నారు. నిరసనవారంలో భాగంగా గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో గ్రూపు మీటింగులు, సభలు, సదస్సులు, నిరసన ప్రదర్శనలు, ధర్నాలు వగైరా రూపాల్లో నిరసనను తెలియజేయాల్సిందిగా విశాల ప్రజలకు (పీడిత వర్గాల, పీడిత సాంఘిక సముదాయాల, పీడిత జాతుల) విజ్ఞప్తి చేస్తున్నామని. అలాగే, రానున్న 56 నెలల్లో నారాయణ్ పూర్ జిల్లాలోని మాద్, బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్, కర్రెగుట్ట ప్రాంతాల్లో, సుక్మా జిల్లాలో, ఝార□ండ్ పశ్చిమ సింగ్ భుమ్ జిల్లాలో, ఒడిశా రాష్ట్రంలోని విప్లవోద్యను ప్రభావిత జిల్లాల్లో కేంద్రీకరించి సాగనున్న కగార్ యుద్ధాన్ని నిలిపివేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా విశాల ప్రజా ఉద్యమాన్ని, ప్రజా ప్రతిఘటన ఉద్యమాన్ని నిర్మించి, కొనసాగించాల్సిందిగా దేశంలోని విశాల ప్రజానీకానికి, కాంగ్రెస్ తదితర ప్రతిపక్ష పార్టీలకు, సీపీఐ, సీపీఎం వామపక్ష ప్రతిపక్ష పార్టీలకు, దళిత, ఆదివాసీ, వెనకబడిన తరగతులకు చెందిన ప్రజాసంఘాలకు, సంస్థలకు, మహిళా సంఘాలకు, ప్రగతిశీల శక్తులకు విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా నిరససవారాన్ని, అక్టోబర్ 24 నాడు దేశవ్యాప్త బంద్ ను పాటించాల్సిందిగా యావత్తు దేశ ప్రజలకు పిలుపునిస్తున్నామని. నిరసనవారంలో భాగంగా గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో గ్రూపు మీటింగులు, సభలు, సదస్సులు, నిరసన ప్రదర్శనలు, ధర్నాలు వగైరా రూపాల్లో నిరసనను తెలియజేయాల్సిందిగా విశాల ప్రజలకు (పీడిత వర్గాల, పీడిత సాంఘిక సముదాయాల, పీడిత జాతుల) విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అలాగే, రానున్న 56 నెలల్లో నారాయణ్ పూర్ జిల్లాలోని మాద్, బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్, కర్రెగుట్ట ప్రాంతాల్లో, సుక్మా జిల్లాలో, ఝార ండ్  పశ్చిమ సింగ్ భుమ్ జిల్లాలో, ఒడిశా రాష్ట్రంలోని విప్లవోద్యను ప్రభావిత జిల్లాల్లో కేంద్రీకరించి సాగనున్న కగార్ యుద్ధాన్ని నిలిపివేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా విశాల ప్రజా ఉద్యమాన్ని, ప్రజా ప్రతిఘటన ఉద్యమాన్ని నిర్మించి, కొనసాగించాల్సిందిగా దేశంలోని విశాల ప్రజానీకానికి, కాంగ్రెస్ తదితర ప్రతిపక్ష పార్టీలకు, సీపీఐ, సీపీఎం వామపక్ష ప్రతిపక్ష పార్టీలకు, దళిత, ఆదివాసీ, వెనకబడిన తరగతులకు చెందిన ప్రజాసంఘాలకు, సంస్థలకు, మహిళా సంఘాలకు, ప్రగతిశీల శక్తులకు విజ్ఞప్తి చేస్తున్నామని  కేంద్ర కమిటీ ప్రతినిది అభయ్ పేర్కొన్నారు.



కరివేపాకు, సుగంధభరితమైన ఆకుకూర, భారతీయ వంటకాలలో ఒక ముఖ్యమైన పదార్థం. ఇది ఆహారానికి రుచిని ఇవ్వడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను

# కరివేపాకు తింటే ఎంతో ఆరోగ్యం

**» జుట్టు రాలడానికి ఇది అద్భుత నివారణ**

కూడా కలిగి ఉంది. కరివేపాకులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. కరివేపాకు నీటిని ఖాళీ కడుపుతో తాగడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి..

**జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది :**

ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కరివేపాకులో జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపించే గుణాలు ఉన్నాయి. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, వికారం, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. కరివేపాకులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది, ఇది మలబద్ధకాన్ని నివారించడానికి , ప్రేగు కదలికలను మెరుగుపరచడానికి సహాయపడుతుంది.

**శరీరాన్ని డీటాక్సిఫై చేస్తుంది :**

కరివేపాకు నీరు సహజమైన డీటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది. ఇది శరీరంలోని టాక్సిన్స్‌ను తొలగించడానికి సహాయపడుతుంది , రక్తాన్ని శుద్ధి చేస్తుంది. కరివేపాకులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి, కణాలను నష్టం నుండి రక్షించడానికి సహాయపడతాయి. శరీరాన్ని డీటాక్సిఫై చేయడం వల్ల చర్మం ఆరోగ్యం మెరుగుపడుతుంది, రోగనిరోధక శక్తి పెరుగుతుంది మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది.

**జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది :**

కరివేపాకు నీరు జుట్టు ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇది జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి, జుట్టు రాలడాన్ని తగ్గించడానికి, జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. కరివేపాకులో జుట్టు పెరుగుదలకు అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు కుదుళ్లను బలపరుస్తుంది, జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. కరివేపాకు నీరు తెల్ల జుట్టును నివారించడానికి కూడా సహాయపడుతుంది.



# అమర పోలీసుల కుటుంబాలకు అండగా ఉంటాం



## నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల



**నిర్మల్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో అమరవీరుల పోలీసుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటా మని జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో పోలీసుల అమర పోలీసులకు నివాళులు అర్పిం చారు. ఈనెల 21 నుంచి 31 తేదీవరకు జిల్లాలో పోలీసుల సంస్కరణ వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. సమాజంలో శాంతి భద్రతల పర్యవేక్షణ ప్రజల రక్షణకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని గుర్తు చేశారు. నిర్మల్ జిల్లాలో అమరులైన పోలీసు కుటుంబ సభ్యులను పలకరించి వారి వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ నిర్మల్ జిల్లాలో చేపట్టిన వినూత్న కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యాయని ప్రజల సహకారంతో జిల్లాను మరింత అభివృద్ధి పథంలో శాంతి మార్గంలో నిలిపేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. తమ కుటుంబాలను పక్కన పెట్టి ప్రజల రక్షణ కోసం ప్రాణాలు అర్పించడం పోలీసులు మాత్రమే చేయగలరని తెలిపారు. వారి సేవలు నిస్వార్థమైనవి, త్యాగపూరితమైనవని అన్నారు. ప్రతి ఒక్కరు పోలీసు వ్యవస్థకు సహకరించి నేర నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. అమరవీరుల కుటుంబాలను సమాజంలో గౌరవప్రద స్థానాలకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, జిల్లా యంత్రాంగం తరఫున ఎలాంటి సహాయ సహకారాలైనా అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎ స్పీలు రాకేష్ మీనా అవినాష్ కుమార్ ఉపేందర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది. అమర పోలీసు కుటుంబాల సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గల్లంతైన యువకుడి మృతి

**కోటపల్లి, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**



ప్రాణహిత నదిలో గల్లంతైన మండలంలోని రొయ్యలపల్లికి చెందిన దాగామ శ్రీశైలం (25) మృతదేహం మంగళవారం లభ్యమైంది. రొయ్యలపల్లిలో చిరుతల రామాయణం కార్యక్రమం ఉండడంతో గ్రామంలోని 20మంది యువకులు సోమవారం ఆలుగామ సమీపంలోని ప్రాణహిత నదిలో స్నానమాచరించేందుకు వెళ్లారు. స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు శ్రీశైలం నదిలో గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు, కుటుంబసభ్యులు సంఘటన స్థలాన్ని పరిశీలించగా అచూకీ లభ్యం కాలేదు. స్థానిక నాయకులు విషయాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకువెళ్లడంతో గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను అదేశించారు. ఎస్సై రాజేందర్ గజ ఈతగాళ్లతో మూడు గంటల పాటు గాలింపు చేపట్టి నా అచూకీ లభ్యం కాకపోవడంతో సింగరేణి రెస్క్యూ టీంను రంగంలోకి దింపారు. చీకటి కావడంతో గాలింపును నిలిపివేశారు. మంగళవారం ఉదయం గజ ఈతగాళ్లు, ఎస్సై తన సిబ్బందితో మహారాష్ట్రలోని సిరోంచ నుంచి ప్రత్యేక పడవ సహాయంతో నది తీరంలో 11 కిలోమీటర్లు మూడు గంటల పాటు గాలించగా అర్జునగుట్ట గ్రామానికి సమీపంలో మృతదేహం లభ్యం కావడంతో చెన్నూర్ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి నట్లు ఎస్సై వివరించారు.

**గ్రామంలో విషాదఛాయలు...**

శ్రీశైలం చిన్నతనంలోనే తండ్రి చనిపోవడంతో తల్లి చంద్రక్క కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించింది. చేతికందిన కొడుకు కుటుంబానికి భరోసా ఉంటాడని అనుకునే సమయంలోనే నదిలో మునిగిపోయి చనిపోవడంతో కుటుంబ సభ్యులు రోధించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. శ్రీశైలం కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడిప్పుడే ఎదుగుతున్నాడు. అందరితో కలివిడిగా ఉండే యువకుడి మృతితో గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి.

## నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోండి



**నిర్మల్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ మరింత కష్టపడి పని చేయాలని మల్టీ జోన్ వన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ అధికారులు ఆదేశించారు. మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసి జిల్లా పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆర్థిక నేరాలతోపాటు శాంతి భద్రతల పర్యవేక్షణ దొంగతనాలు నియంత్రణ, మత్తు పదార్థాల నియంత్రణ పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించాలన్నారు. సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఏఎస్పీలు అవినాష్ కుమార్, రాకేష్ మీనా, ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 20న ఉదయం షేక్ సల్మాన్ తన స్నేహితుడు ఇమ్రాన్ ఖాన్ కలిసి దస్నాపూర్‌లో గల ఓ బేకరీ వద్ద తన స్నేహితులైన అమ్మాయిలను తీసుకెళ్లేందుకు వెళ్లగా రాళ్లబండి సంతోష్, మహేందర్ అక్కడికి వచ్చి మీఫోన్ అమ్మాయిలకు సంబంధించి ఫొటోలు ఉన్నాయని వాటిని లాక్కొని పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. దీంతో మావల సీఐ కర్ర స్వామి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. ఇతరుల ఫోన్లను బలవంతంగా లాక్కొని పరిశీలించడం చట్టాన్ని ఉల్లంఘించడమేనన్నారు. చట్టం అందరికీ సమాన మేనని, పోలీసులు చేయాల్సిన విధులను ఇతరులు చేయవద్దన్నారు. ఇతరులకు ఇబ్బంది కలిగించేలా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆదిలాబాద్‌కు చెందిన రాళ్ల బండి మహేందర్, బండారి సంతోష్‌పై మావల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## యువకుడి అదృశ్యం

**ఆదిలాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని క్రాంతినగర్‌కు చెందిన ఇర్ఫాన్ అదృశ్యమైనట్లు టూటౌన్ సీఐ నాగరాజు తెలిపారు. ఈ నెల 17న మధ్యాహ్నం మజీదకు వెళ్తున్నానని చెప్పి వెళ్లిన ఆయన తిరిగి ఇంటికి చేరుకోలేదు. కుటుంబ సభ్యులు తెలిసిన చోట వెతికినా ఆచూకీ లభిం చలేదు. మంగళవారం అతని తండ్రి షేక్ మహమూద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వివరించారు.



## నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన ఐజీ చంద్రశేఖర్ రెడ్డి

**నిర్మల్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

జిల్లా పోలీస్ కార్యాలయాన్ని మంగళవారం మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సందర్శించారు. ఎస్పీజానకి షర్మిల స్వాగతం పలికారు. అనంతరం జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, శాంతిభద్రతలు, నేర నియంత్రణ చర్యలపై దిశానిర్దేశాలు జారీ చేశారు. ఇందులో అదనపు ఎస్పీ, ఏఎస్పీలు తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

**లక్షెట్టిపేట, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

మండలంలోని గుల్లకోట గ్రామ రాష్ట్ర రహదారిపై లారీ ఢీకొని హర్యానాకు చెందిన పవనకుమార్(40) అనే హార్వెస్టర్ డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయని ఎస్ఐ గోపతి సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గాయపడ్డ పవన కుమార్ హర్యానా రాష్ట్రం శివన్గేట్ అర్జునగర్ కు చెందిన వాడని వృత్తిలో భాగంగా జన్నారం మండలం తప్పాలాపూర్ గ్రామానికి చెందిన పవన్ కుమార్ హార్వెస్టర్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. మంగళవారం ఉదయం స్వంత పని నిమిత్తం గుల్లకోట గ్రామ శివారులో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా లక్షెట్టిపేట వైపు నుండి మంచిర్యాల వైపు వెళ్తున్న లారీ ఢీకొనడంతో తన ఎడమ కాలు తెగి రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడ్డాడని తెలిపారు. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. హార్వెస్టర్ యజమాని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ప్రమాదానికి కారణమైన లారీ, లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అన్నదమ్ముల మధ్య వివాదం.. యువకుడి అనుమానాస్పద మృతి

**తాండూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

తాండూరు మండల పరిధిలోని లింగధరి గూడెంలో సోమవారం రాత్రి యువకుడి అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. అన్నదమ్ముల మధ్య చోటు చేసుకున్న వివాదంతో కొట్టుకున్నట్లు సమాచారం. అనంతరం ఒకరు మృతిచెందారు. మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు వచ్చిన అంబులెన్స్ను పంపించి ప్రైవేట్ వాహనంలో ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు తెలిసింది. హత్యనా? ఆత్మహత్యనా? అనే విషయం తెలియాల్సి ఉంది.

## కుటుంబ కలహాలతో భార్యను చంపిన భర్త

**శ్రీరాంపూర్, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**

కుటుంబ కలహాలతో భర్త తన భార్యను బ్రిడ్జిపై నుంచి తోసి హత్య చేసిన ఘటన సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసు కుంది. మంచిర్యాల రూరల్ సీఐ ఏ అశోక్ తెలిపిన వివరాల మేరకు మందమర్రిలోని ప్రశాంత నగర్కు చెందిన జే.కుమారస్వామికి పెద్దపల్లి జిల్లా సుల్తా నాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందిన రజిత (30)తో 2013లో వివాహమైంది. దంపతులకు ముగ్గురు కుమారులు ధనుష్, అభిలాష్, సాత్విక్ సంతానం. పెళ్లయిన ఏడాది నుంచి కుమారస్వామి తన భార్యపై అనుమానంతో తరచూ వేధించేవాడు. ఇటీవల భార్య పిల్లలతో కలిసి అత్తారింటికి వెళ్లాడు. ఈ నెల 19న సాయంత్రం అదే గ్రామంలో ఉన్న తన కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లి పడుకుందామని చెప్పి భార్యను బైక్‌పై తీసుకెళ్లాడు. సీసీసీకి వచ్చి బంగ్లాఏరియా సమీపంలోని 363 ఫ్లైఓవర్ బ్రిడ్జిపై నుంచి తోసివేశాడు. మృతురాలి తండ్రి పులిదిండి రాజేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 20న కేసు నమోదు నిందితుడిని అరెస్టు చేసి రిమాండకు తరలించినట్లు సీఐ తెలిపారు.

## కోడలును హత్య చేసిన మామ రిమాండ్

**దహెగాం, అక్టోబర్ 21 (ప్రభాత సమాచారం)**



మండలంలోని గెర్రె గ్రామానికి చెందిన శ్రావణిని గొడ్డలితో నరికి చంపిన శివార్ల సత్తయ్యను అరెస్టు చేసి మంగళవారం రిమాంండ్‌కు తరలించినట్లు డీఎస్పీ వహీదుద్దీన్ తెలిపారు. శివార్ల సత్తయ్య కుమారుడు శివార్ల శేఖర్ గతేడాది శ్రావణిని కులాంతర వివాహం చే సుకున్నాడు. వివాహం ఇష్టంలేని సత్తయ్య కోడల్ని ఎలాగైనా చంపాలని అనుకున్నాడు. ఈ నెల 18న శేఖర్, అత్తామామలు చెన్నయ్య, అనూషతో కలిసి వంట చెరుకు తీసుకరావడానికి గ్రామ సమీపంలోని అడవికి వెళ్లాడు. గర్భిణి అయిన శ్రావణి ఇంట్లో ఒంటరిగా ఉంది. ఇదే అదనుగా భావించి ఇంట్లోకి చొరబడి గొడ్డలితో నరికి చంపాడు. మృతురాలి తండ్రి చెన్నయ్య ఇచ్చిన ఫిర్యాదుతో మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని వివరించారు.

# పర్వదినాల పుణ్యవాసం..

# కార్తీక మాసం!



నిర్మలమైన నీలాకాశం.. ఆహ్లాదకరమైన వాతావరణం.. కనువిందు చేసే దీపాలు.. హరిహర స్తుతులు.. వన భోజనాలు.. సమారాధనలు.. అయ్యప్పల దీక్షలు.. నాగేంద్రుడికి పూజలు.. ఆకాశదీపాలు.. బలిపాడ్యమి, క్షీరాబ్ధి ద్వాదశి, కార్తీక పౌర్ణమి, ఇలా ఎన్నో పర్వదినాల మేళవింపుల మాసం... కార్తీకమాసం.కార్తీకమాసం ప్రారంభమయిన సందర్భంగా 'ప్రభాత సమాచారం' ప్రత్యేక కథనం..

ప్రభాత సమాచారం, ముథోల్

### అయ్యప్ప దీక్షలు

కార్తీకమాసంలో చాలా మంది భక్తులు అయ్యప్ప మాలధారణతో కఠోర దీక్షను ఆచరిస్తూ హరిహరసుతుడైన అయ్యప్పను పూజిస్తూ తరిస్తారు..

నాగుల చవితి, సుబ్రహ్మణ్య షష్ఠి, క్షీరాబ్ధి ద్వాదశి, కార్తీక పౌర్ణమి ఇలా పలు పర్వదినాలు ఈ మాసంలో మిళితమై ఆధ్యాత్మిక చింతనను పరిఢవిల్లేలా చేస్తుంది. మహిళలు నాగేంద్రుడికి ఈ మాసంలోనే పుట్టలో పాలుపోసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కార్తీకంలో తులసిమాతను ధ్యానించడం, ఉసిరికాయల మీద ఆవునెయ్యి దీపాలుంచి తులసమ్మను కొలవడం పరమశ్రేష్ఠంగా భావిస్తారు. శివాలయాల్లో మట్టి ప్రమిదలలో 365 వత్తులను ఉంచి వాటిని ఆవు నెయ్యితో వెలిగిస్తే సమస్త పాపాలు తొలగి సర్వసౌఖ్యాలు లభిస్తాయని అంటారు. సత్యనారాయణస్వామి వ్రతాలు, కేదారీశ్వర వ్రతాలు ఈ మాసంలోనే ఆచరిస్తారు. కార్తీకమాసంలో దశమి, ఏకాదశి, ద్వాదశి తిథులలో మహావిష్ణువును తులసీదళాలతో, కమలాలతో.. శివుడిని ఆరుద్ర నక్షత్రం రోజున, మాసశివరాత్రి నాడు, సోమవారం, కార్తీక పౌర్ణమి నాడు రుద్రాభిషేకాలు చేసి బిల్వ పత్రాలతో, రుద్రాక్షలతో భక్తులు విశేషపూజలు నిర్వహిస్తారు.



శివకేశవులిద్దరినీ ఏకకాలంలో ఆరాధించి ముక్తిని పొందేందుకు కార్తీకం గొప్ప వరం అంటారు.. చంద్రుడు కృత్తిక నక్షత్ర సమీపాన సంచరిస్తాడు కాబట్టి దీనికి కార్తీకమాసం అని పేరొచ్చింది.. కార్తీకంలో ఒక్కో రోజుకు ఒక్కో విశేషం ఉంది.. ఈ నెల రోజులూ పర్వదినాలే. మహావిష్ణువు లక్ష్మీదేవిని చేపట్టింది ఈ మాసంలోనే. శివకేశవులకు ప్రీతిపాత్రమైన మాసంగా కార్తీకం విరాజిల్లుతోంది.. స్నానం, దానం, జపం, తపం, దీపం, ఉపవాసం వంటి సన్మార్గాల్లో పయనిస్తూ కార్తీకమాసంలో శివకేశవుల చిత్తాన్ని భక్తులెవరైనా గెలవచ్చంటారు. కార్తీక దీపం పేరిట ఈ మాసంలో వెలిగించే ప్రతి జ్యోతి అజ్ఞాన తిమిరాలను తొలగించి విజ్ఞాన రేఖలను విరబూయిస్తుందని, దీపాలు వెలిగించడం మోక్షప్రదమని పురాణాలు చెబుతున్నాయి. శివాలయాల్లో ఆకాశదీపాలు, కార్తీక శుక్ల పక్ష పున్నమి నాటి జ్వాలాతోరణాలు దర్శిస్తే జన్మజన్మల పాపాలు పోతాయంటారు. ఆరాధనలే కాకుండా మనకున్న దాంట్లో కొంత భాగాన్ని దానం చేయడం మరో పుణ్యవిధిగా భక్తులు భావిస్తారు.



అన్ని మాసాలలో అత్యంత కాంతివంతమైన మాసం కార్తీకమాసం. తెలుగు సంవత్సరాది మొదలు ఎనిమిదవ మాసం కార్తీకమాసం. మనకు సంవత్సరంలో 12 నెలలను 6 ఋతువులుగా విభజించే పద్ధతి ఉంది. ఆ ప్రకారం నాలుగో రుతువు శరదృతువు అందులో రెం డో మాసం కార్తీకమాసం, శరదృతువు అందరకు చాలా ప్రియమైనది. వర్షాలు తగ్గుముఖం పట్టి ఆకాశంలోని మేఘాలు నిర్మలంగా ఉండేది ఈ ఋతువుల్లోనే, ఆహ్లా దకరమైన వాతావరణం, మనోహరమైన వెన్నెల ప్రజ లకు ఆనందాన్ని పంచిపెడుతుంది.అటు వర్షాలు తగ్గ డం, ఇటు చలి ఇంకా పెరగకపోవడం ఆ రెండింటి మధ్య ఉన్న కార్తీకం అందరికీ ప్రీతి పాత్రమైంది. పిండి ఆరబోసిన విధంగా వెన్నెల ఉంటుందని అంటుం టారు. అది ఈ మాసంలోనే అందుకే ఈమాసాన్ని కార్తీకమాసం అనవచ్చు. ఈ మాసంలో ప్రత్యేకంగా స్నానానికి ప్రాముఖ్యత నిస్తాయి ధర్మశాస్త్రాలు, ప్రాతః కాల స్నానం పాపాలను నశింపచేస్తుందని మన నమ్మ కం, ప్రత్యేకించి పుణ్యనదుల్లో స్నానం అనంతరం తులసి మాలను ధరించడం ఆచారం తులసి మాలను ముందుగా శ్రీకృష్ణునికి సమర్పించి ఆ తరువాత ధరిస్తే పాతకం లేదంటారు. ఉసిరికి మాలను ధరించడం కూడా పాపనాశనం అంటారు. ప్రత్యేకించి ఉసిరిక చెట్టు నీడన భోజనం చేయడం ఆచారం అదే నేడు వన భోజనాలు పేరుతో కొందరు కలిసి చేస్తుంటారు. సంవత్సరం అంతా మాములు భోజనాలే కనీసం ఆ ఒక్కరోజైనా వనభోజనం చేయడం శ్రేయస్కరం. దీపం ఆయురారోగ్యాలను ప్రసాదిస్తుందని పెద్దల మాట. కార్తీక శుక్ల ద్వితీయకు యమద్వితీయ అని పేరు. దీనికి పురాణ కథ ఉంది. ఆ రోజున స్వగృహంలో భోజనం చేయరాదని, సోదరి గృహంలోనే భోజనం చేయాలని అంటారు. దీనినే భగిని హస్త భోజనం అనే పేరుతో నేటికి సంప్రదాయంగా చేస్తున్నారు. ప్రత్యేకించి కార్తీకమాసంలో ఉత్తర నక్షత్రంతోను, సోమవారం తోను కూడిన ఏకదశిమిలో చేసిన పుణ్యకార్యం అనంత ఫలితం అందిస్తుందని ధర్మశాస్త్ర ప్రవచనం. ఇక ప్రత్యేకించి ఈ నెలలోనే కేదారేశ్వర వ్రతాలు చేయడం కూడా సంప్రదాయం. కార్తీక సోమవారాల్లో కాని, కార్తీక పౌర్ణిమి నాడు కాని, ప్రత్యేకించి కేదారేశ్వర వ్రతా లు ఆచరించడం కొన్ని కుటుంబాల్లో ఆనవాయితీగా ఉంది. శివాలయానికి వెళ్లి శివ దర్శనం చేసుకోని వచ్చి చంద్రదర్శనం కూడా చేసి భోజనం చేయడం ఆచారంగా ఉంది. సోమవారం శివునికి మరింత ప్రీతి కరం. అందునా కార్తీకమాసంలో వచ్చే సోమవా రం శివునికి మరింత ప్రీతికరం. పురాణ ఇతిహాసాలలో కూ డా కార్తీకమాస ప్రాముఖ్యాన్ని వివరించడం జరిగిందని వేదవ్యాసునిచే రచించబడిన అష్టా దశ పురాణాలలో కార్తీక పురాణం ప్రజా జీవన విధా నంలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించింది. ఈ పురాణాన్ని ఈ నెలలో పారాయణం చేసినా, వినినా మోక్షం సిద్ధిస్తుందని ప్రాచీ నులు భావించే వారు. కార్తీకమాసంలో ఉపవాసాలు, పూజలు, అభిషేకాలు, సముద్ర స్నానాలు, వన భోజనాలు, దైవ నివేదనలతో ఆధ్యాత్మికపరులు కాలం గడుపుతారు. ఈ మాసంలో ఉండే మరో ప్రత్యేకత లక్ష్మీనారాయణ స్వరూపంగా భావించే ఉసిరిక చెట్టుకు పూజలు చేసి ఆ చెట్టువద్దనే వనభోజనాలు చేస్తారు. ఉసిరికి ఆరోగ్య ప్రదాయినిగా పేరుంది. కార్తీకమాసం ప్రారంభమైన నాటి నుంచి శివాలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభమై శివాలయాలు వివిధ రకాల అలంకరణలతో వెలుగులు విరజిమ్ముతూ, భక్తులతో కిటకిటలాడుతూ కనిపిస్తుంటాయి.